


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 25-05-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 245 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# జై.. జవాన్..

- స్వేచ్ఛామాత పుట్టిన నేల శ్రీకాకుళం
- దేశంలో ఏ మూలకు వెళ్లినా శ్రీకాకుళం నుండి ఓ సిపాయి
- అందుకే మిలటరీ చొక్కా వేసుకున్నా
- ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉండాలి
- జనసేన అధినేత పవన్ కల్యాణ్



టెక్కలి: స్వేచ్ఛామాత పుట్టిన నేల శ్రీకాకుళం అని, భరతమాతకు గుడి ఉన్న ఏకైక నేల శ్రీకాకుళం అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. దేశంలో ఏ మూలకు వెళ్లినా శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఓ సైనికుడు కనబడతాడని, జైహింద్ అంటాడని తెలిపారు. వారికి స్ఫూర్తిగానే తాను ఈ రోజు మిలటరీ చొక్కాను వేసుకున్నట్టు వెల్లడించారు. శ్రీకాకుళం జిల్లాలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ పర్యటన కొనసాగుతోంది. జనసేన పోరాట యాత్రలో భాగంగా గురువారం సాయంత్రం టెక్కలిలోని అంబేద్కర్ జంక్షన్ నుంచి ఇందిరాగాంధీ జంక్షన్ వరకు నిరసన కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ మాట్లాడుతూ.. సీపీఎస్ పెన్షన్ విధానంతో ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఏ నియోజకవర్గానికి వెళ్లినా ప్రజలు అనేక తరువాయి 2లో

## ప్రధాని కావాలని లేదని 20ఏళ్ల క్రితమే చెప్పా!

- దేశ రాజకీయాల్లో మార్పు వస్తుంది
- తెదేపాను కాదని ముందుకు వెళ్లలేరు
- ప్రజలకు సేవ చేయడమే ముఖ్యం
- తెదేపా కృషితోనే హైదరాబాద్ నగరాభివృద్ధి
- భావితరాల భవిష్యతుకే హైటెక్ సిటీ నిర్మించా
- నాకు ప్రాణభిక్ష పెట్టింది వెంకన్నే..

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు



హైదరాబాద్: 2019 ఎన్నికల తర్వాత దేశ రాజకీయాల్లో మార్పు వస్తుందని తెదేపా అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. జాతీయ రాజకీయాల్లో తెదేపా కీలక పాత్ర పోషిస్తుందని, తెదేపాను కాదని ఎవరూ ఏమీ చేయలేరని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ తెదేపా మహానాడులో ఆయన మాట్లాడారు. 1996లో తృతీయ కూటమి ఏర్పాటుచేసి దేవెగౌడను ప్రధానిగా చేసినట్టు చెప్పారు. కాంగ్రెస్‌కు, భాజపాకు వ్యతిరేకంగా కూటమి ఏర్పాటు చేసిన ఘనత తెదేపాదన్నారు. తనకు ప్రధాని పదవి అవసరం లేదని 20 ఏళ్ల క్రితమే చెప్పానన్నారు. ప్రధానమంత్రి అయ్యే అవకాశం రెండుసార్లు వచ్చినప్పటికీ వద్దని చెప్పానన్నారు. ప్రధాని పదవి కంటే ప్రజలకు సేవ చేయడమే ముఖ్యమని తెలిపారు. ఇప్పటికీ రాజకీయాల్లో ఉన్నానంటే.. పదవుల కోసం కాదని, ప్రజాసేవ కోసమేననిఅన్నారు. రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలన్నదే తన లక్ష్యమన్నారు.

### తిరుగులేని శక్తిగా ఎదుగుతాం

ఎన్ని కష్టాలు వచ్చినా కార్యకర్తలంతా పార్టీ వెంటే నడిచారని తరువాయి 2లో



## చమురు కంపెనీలకు కేంద్రం షాక్?

### లాభాలపై పన్ను ఆలోచన

న్యూఢిల్లీ : పెట్రోలు, డీజిల్ ధరలను తల్చుకుంటే సామాన్యుల గుండెలు దడ దడలాడుతున్నాయి. రోజు రోజుకూ పెరిగిపోతున్న ధరల భారాన్ని మోయలేక జనం అల్లాడుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం శాశ్వత పరిష్కారంపై దృష్టి సారించినట్లు విశ్వసనీయ సమాచారం. చమురు కంపెనీలు అనూహ్యంగా ఆర్జించే లాభాలపై పన్నులు వేయాలని ఆలోచిస్తోంది. చమురు, సహజ వాయువు సంస్థ (ఓఎన్‌జీసీ) వంటి కంపెనీలు ఈ పన్నుల తరువాయి 2లో

## ముగిసిన టెట్ దరఖాస్తు గడువు

ఉన్నత విద్యాశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు



అమరావతి: ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)కు మొత్తం 3,97,957 దరఖాస్తులు వచ్చాయని, ఈ గురువారంతో టెట్ దరఖాస్తు సమర్పణ గడువు ముగిసిందని ఏపీ ఉన్నత విద్యాశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు వెల్లడించారు. విలేకరులతో మాట్లాడుతూ..పేపర్1కు 1,69.085 మంది, పేపర్ 2ఏ(సోషల్)కు 66,063, పేపర్2ఏ తరువాయి 2లో

## తూత్తుకుడి ప్లాంట్‌కు విద్యుత్ సరఫరా నిలిపివేత

- తమిళనాడు కాలుష్య నియంత్రణ మండలి ఆదేశం
- హింసాత్మకంగా మారుతున్న సంఘటనలు
- ఇంటర్నెట్ సేవలు బంద్
- మే 27న సేవల పునరుద్ధరణ




తూత్తుకుడి: స్టెరిలైట్ పరిశ్రమకు వ్యతిరేకంగా తమిళనాడులోని తూత్తుకుడిలో చేపట్టిన నిరసన హింసాత్మకంగా మారిన విషయం తెలిసిందే. దీంతో స్టెరిలైట్ రాగి కర్మాగారం విస్తరణను నిలిపివేయాలని మద్రాసు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉండగా.. ఆందోళనల నేపథ్యంలో కర్మాగారానికి విద్యుత్ సరఫరాను అధికారులు నిలిపివేశారు. తమిళనాడు కాలుష్య నియంత్రణ మండలి ఆదేశాల మేరకు గురువారం తరువాయి 2లో

## కేన్సర్ ఆస్పత్రిలో బీఎంటీ యూనిట్ ప్రారంభం

కేన్సర్ అవగాహపై సెలబ్రిటీలు పాల్గొనాలి .. బాలకృష్ణ నాకు ఇష్టమైన నటుడు: కేటీఆర్



హైదరాబాద్: నందమూరి బాలకృష్ణ తాను ఎంతగానో ఇష్టపడే నటుడని తెలంగాణ మంత్రి కేటీఆర్ అన్నారు. తారకరామారావు అని ఆయన తండ్రి పేరున్నతాను ఆ పేరు నిలబెట్టే పని చేస్తాను కానీ, చెడగొట్టే పని మాత్రం చేయనని అన్నారు. జూబ్లీహిల్స్‌లోని తరువాయి 2లో



## మోదీ ఉచ్చులో పవన్

చిత్తూరు: ప్రధాని మోదీ ఉచ్చులో పవన్‌కల్యాణ్ చిక్కుకున్నారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. బీజేపీ, జనసేన పొత్తు లేకున్నా స్థానిక ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రత్యేక హోదా అంశాన్ని పక్కదారి పట్టించేందుకే ఏ-1, ఏ-2 నిందితులు రమణ దీక్షితులతో నీచమైన ఆరోపణలు చేయిస్తున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలవకుంటే రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కిపోతుందని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.

## నిషేధిత భూముల జాబితాలోకి ప్రైవేట్ భూములను చేర్చడం నేరపూరిత చర్య

- విశాఖ జిల్లా నుండే ఫిర్యాదులు ఎక్కువ రావడం గమనార్హంల
- అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తప్పవు
- ప్రజల ఆశయాలకు అనుగుణంగా అధికారులు పని చేయాలి
- సిసిఎల్‌ఏ మరియు స్పెషల్ చీఫ్ సెక్రటరీ అనిల్ చంద్ర పునేఠా



విశాఖపట్నం: 22ఏ నిషేధిత భూముల జాబితాలోకి ప్రైవేటు భూములను చేర్చడం నేరపూరిత చర్య అని అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర భూ పరిపాలనా వ్యవహారాల ముఖ్య కమిషనర్ మరియు స్పెషల్ చీఫ్ సెక్రటరీ అనిల్ చంద్ర పునేఠా హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులతో ఆయన సమావేశమై ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని ఆదేశించారు. విశాఖ జిల్లా నుంచే 22ఏ నిషేధిత భూములపై ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ విషయమై విశాఖకు వచ్చి పరిష్కరిస్తామని ఆయన అన్నారు. అమాయకులైన ప్రజలను ఆదోళనకు గురి చేయవద్దని అన్నారు. తహశీల్దార్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు తరచూ సమిక్షలు నిర్వహిస్తూ ఉండాలని ఆయన ఆదేశించారు.

### పదోన్నతులు , మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత

రెవెన్యూ శాఖ బలోపేతానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. రాష్ట్రం మొత్తంమీద 450 డిప్యూటీ కలెక్టర్ల పోస్టులకు కలెక్టర్లుగా పదోన్నతి కల్పించేందుకు అవకాశ కల్పిస్తున్నామన్నారు. పలు చోట్ల డెప్యుటేషన్‌పై పని చేసేందుకు అర్హత కల్పిస్తున్నామన్నారు. మరికొంత మందికి తహశీల్దార్లుగా పదోన్నతి కల్పిస్తూ ప్రమోషన్లకు అవకాశం కల్పించామన్నారు. డిప్యూటీ తహశీల్దార్లకు, ఆర్.ఐలకు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లకు పదోన్నతికి అవకాశం కల్పిస్తూ పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేస్తున్నామన్నారు. అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. అటువంటప్పుడు ప్రభుత్వంలో ఎందుకు చొరవ, శ్రద్ధ చూపలేకపోతున్నారని రెవెన్యూ అధికారులను ప్రశిస్తున్నారు. కేవలం ఒక్క రెవెన్యూ శాఖ మాత్రమే బర్త్ అండ్ డెత్ కార్యక్రమాలను చూడగలదని, తరువాయి 2లో



# ప్రజలంటే గిట్టని నాయకులు 'దేశం'లో ఉన్నారు

## జిల్లా వైయస్సార్ నాయకులు మజ్జి శ్రీనివాసరావు



విజయనగరం: విశాఖలో జరిగిన తెలుగు దేశం సభను మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు దర్మపోరాట దీక్షగా చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని, అవి అధర్మ దీక్షలని వారు చేసేవి దొంగ పోరాటాలని జిల్లా వై.యస్సార్. కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు(చినశ్రీను) విమర్శించారు. గురు వారం స్థానిక సత్యాకార్యాలయంలో జరిగిన విలేఖ రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగేళ్లు కేంద్రమంత్రిగా పనిచేసిన అశోక్‌గజపతిరాజు దేశంలో ఎందరో అవినీతి పరులున్నారని వారందరిని శిక్షించాలని అంటుంటారని తన నాయకుడు చంద్రబాబునాయుడు అనేక కేసులలో స్టేలు తెచ్చుకున్న విషయాన్ని ఆయన గుర్తుచేస్తూ మీరు తెచ్చుకున్న స్టేలు తొలగింప జేసుకొని విచారణకు సిదమైతే బాగుంటుందని సూచించారు. జాతీయ పార్టీలకు జబ్బు చేసినందున దేశం ఏమైపోతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్న అశోక్‌గజపతిరాజు నాలుగేళ్లు కేంద్రమంత్రిగా ఆ ప్రభుత్వంలో ఉన్న మీకు ఆనాడు జబ్బులు కనబడలేదా అని నిలదీశారు. తరచూ ఆయన రాజ్యాంగ విలువలకోసం మాట్లాడతారని వైసిపి ఎమ్మెల్యేగా ఉన్న సుజయ్‌కృష్ణరంగారావుకు మంత్రిపదవి కట్టబెట్టినప్పుడు మీకు రాజ్యాంగం గుర్తుకు రాలేదా అని ఆయన దుయ్య బట్టారు.అశోక్‌గజపతిరాజు కేంద్రమంత్రిగా జిల్లాకి గాని , ఉత్తరాంధ్రకు గాని చేసిన అభివృద్ధి ఏమిటో తెలియ జేస్తే తాము సంతోషిస్తామన్నారు. ఉత్తరాంధ్రసమస్యలు, ప్రత్యేక హెూదా , రైల్వేజోన్, గిరిజన యూనివర్సిటీ, వెనుక బడిన జిల్లాలకు నిధులు వంటి అంశాలపై అశోక్ మంత్రిహెూదాలో వాటికోసం ప్రయత్నించారా ? అని శ్రీనివాసరావు ప్రశ్నించారు. భోగాపురం విమానాశ్రయం ఏర్పాటు చేస్తామని మీ ప్రభుత్వం చెబితే ఆ ప్రాంత రైతులు రెండువేలు ఎకరాల విలువైన భూములు ప్రభుత్వానికి అప్పగిస్తే విమానాశ్రయం టెండర్లు రద్దు చేసిన ఘనత మీదన్నారు. మరల టెండర్లు పిలువ కుండానే అంబానీని పిలిచి విమానాశ్రయం నిర్మిస్తామని చెప్పడం రైతులను మోసగించడం కాదా అని శ్రీనివాసరావు అన్నారు. చంద్రబాబు నాయుడు జిల్లాకు ప్రకటించిన ప్రభుత్వ వైద్యకళాశాలను అడ్డుకున్నది మీరు కాదా అని అశోక్‌గజపతిని ఆయన సూటిగా ప్రశ్నించారు. స్వర్గీయ శ్రీ పివిజి రాజు దాతృత్వంతో ఏర్పాటు చేసిన విద్యాసంస్థలను మీరు మాన్సాస్ చైర్మెన్ బాద్యతలు చేపట్టిన వెంటనే వాటిని ప్రయివేటు పరం చేయటం నిజం కాదా? అని శ్రీనివాసరావు ప్రశ్నించారు. కేంద్ర మంత్రిగా వున్న మీదగ్గరకు ప్రజలు సమస్యలుతో వస్తే డిల్లీకి సంబందించిన పనులే చెప్పాలని మీరంటుండేవారని , జిల్లాకు మీరు చేసిందేమీ లేదని ఆయన అన్నారు. జిల్లాలో మీరు చేసిన శంకుస్థాపనల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో ఏఒక్కటైనా ప్రారంభించారా ? అని అన్నారు.సంతకాల బ్రిడ్జిగా మీరు నామకరణం చేసిన వంతెనను ఇంతవరకు ఎందుకు ప్రారంబించలేదు అన్నారు. ఆత్మగౌరవం కోసం పోరాడుతున్నామని చెప్పుకుంటున్న చంద్రబాబు నాయుడు ఆత్మగౌరవం డిల్లీ పెద్దలకు తాకట్టు పెట్టారని ఆయన అన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవం పేరిట స్వర్గీయ నందమూరి తారక రామారావు పెట్టిన పార్టీసిద్ధాంతాన్ని చంద్రబాబు నాయుడు గంగలో కలిపాడని శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర విభజనకు కారణమైన కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయాలని 2014 ఎన్నికల్లో ఆయన ప్రజలకు పిలుపు నిచ్చారని అదే చంద్రబాబు నాయుడు నిన్న కర్ణాటక వేదికగా కాంగ్రెస్ అధినేతలతో అంటకాగడం ఆత్మగౌరవమేనా? అని శ్రీనివాసరావు ప్రశ్నించారు. తాము కాంగ్రెస్ కలిసి పని చేస్తామని తెలుగుదేశం నేతలు వారు జరుపు తున్న మహానాడు సభలో తీర్మాణం చేయగలరా అని ఆయన అన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావును ముఖ్యమంత్రి పదవినుంచి దించే కుట్ర మీ బంగ్లాలోనే జరిగిన విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. మీరు అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో జిల్లాకు ముగ్గురు కలక్టర్లు మారి నాల్గవ కలక్టరు వచ్చారని, విజయనగరం మ్యున్సిపాల్టీకి 8మంది కమీషనర్లు మారారని దీనిని బట్టి జిల్లాలో మీపాలన అర్ధమవుతుందన్నారు. మీశాసన సభ్యులు, నాయకులు చేస్తున్న భూమాఫియా, ఇసుక దోపిడీ అవినీతిపై మీరు ఎప్పుడైనా స్పందించారా అని అశోక్‌ను ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రజా సమస్యలు గాలికొదిలి సంపాదనే ద్యేయంగా పనిచేస్తుందని ప్రజలు తగిన బుద్ధి చెప్పుతారని ఆయన హెచ్చరించారు.

## నాయకులే అవినీతే పట్టణాభివృద్ధికి శాపం



విజయనగరం : కేంద్ర మాజీ మంత్రి, విజయనగరం ఎంపీ పి.అశోక్ గజపతిరాజు నిజాయితీపరులే అయినప్పటికీ ఆయన చుట్టూ ఉన్న నాయకుల అవినీతితో పట్టణాభివృద్ధి జరగలేదని వైకాపా ఉత్తరాంధ్ర కన్వీనర్, ఎమ్మెల్సీ కోలగట్ల వీరభద్రస్వామి అభిప్రాయ పడ్డారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్ హరిజవహర్‌లాల్‌ను మర్యాద పూర్వకంగా కలిసారు. జిల్లాలో ఆధర పధకం లంచాల మయంగా మారిందని, దీనిపై విచారణ జరిపించాలని ఒక వినతిపత్రాన్ని ఈ సందర్భంగా కలెక్టర్‌కు కోలగట్ల అందజేశారు. ఈ సందర్భంగా ఇరువురు మధ్య జరిగిన చర్చలో అనేక అంశాలు చర్చకు వచ్చినట్లు తెలిసింది. పట్టణంలో జరిగిన అభివృద్ధి లేదని, రోడ్లు, కాలువలు, పారిశుద్ధ్య పరిస్థితి అధ్వాన్నంగా ఉందని కలెక్టర్ అన్నట్లు తెలిసింది. దీనిపై స్పందించిన కోలగట్ల ఇంటి పేరు కస్తూరివారని, ఇల్లు చూస్తే గబ్బిలాలు కంపని అన్న చందంగా విజయనగరం పట్టణం పరిస్థితి ఉందన్నారు. ఈ సందర్భంలోనే కోలగట్ల మాట్లాడుతూ అశోక్ గజపతిరాజు నిజాయితీ పరుడే అయినప్పటికీ ఆయన చుట్టూ వున్న అవినీతి నాయకులు వలన పట్టణం అభివృద్ధి చెందలేదని తెలిపారు.

## నేడు మాజీ ఎమ్మెల్యే శంబంగి వైసిపిలో చేరిక

విజయనగరం : బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు ఈనెల 25న రాష్ట్ర వైసీపీ అధ్యక్షులు వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో రాష్ట్ర సీనియరు నాయకులు బొత్స సత్యనారాయణ నాయకత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతారని శ్రీనివాసరావు తెలిపారు.పార్టీ సీనియరు నాయకులు కోలగట్ల వీరభద్రస్వామి, పి.సాంబశివరాజు,బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు రాజన్నదొర, శ్రీమతి పుష్ప శ్రీవాణిలతో పాటు మాజీ ఎమ్మెల్యేలు, నియెజక వర్గాల సమన్వయ కర్తలుతో కలిసి తాము జగన్‌మోహన్‌రెడ్డిని కలుస్తామన్నారు.శంబంగి చేరిక తరువాత ఆయన నాయకత్వంలో వైసిపిని మరింత బలోపేతం చేసి 2019 ఎన్నికల్లో బొబ్బిలి శాసనసభ స్థానాన్ని గెలుచుకుంటామని శ్రీనివాసరావు ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు పిళ్ళా విజయకుమార్, కె.వి.సూర్యనారాయణరాజు, అంబళ్ళ శ్రీరాములునాయుడు, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి అవనాపు విజయ్, వరదా ఈశ్వరరావు, సూరిబాబురాజు, అప్పలరాజులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన పిన్నింటి దంపతులు

విజయనగరం : కలెక్టర్ డాక్టర్ ఎం.జవహర్‌లాల్‌ను 28వ వార్డు కౌన్సిలర్ పిన్నింటి కళావతి, సూర్యనారాయణ దంపతులు మర్యాదపూర్వకంగా కలిసారు. 28వ వార్డు పరిధిలో కలక్టరేట్ ఉన్న నేపథ్యంలో ఆ పరిసర ప్రాంతాల గురించి, సమస్యల గురించి కలక్టర్ ప్రస్తావించారు. దండుమారమ్మ గుడి సమీపంలో ఎసిబి కార్యాలయం వద్ద పెండింగ్‌లో ఉన్న రోడ్డు నిర్మాణం గురించి అడిగి తెలుసుకున్నారు. తాను పరిష్కరించగలిన సమస్యల విషయంలో ఎప్పుడైనా తమను కలవవచ్చునని చెప్పారు. వార్డు అభివృద్ధి పరంగా పూర్తిగా సహకరిస్తానని కలక్టర్ చెప్పిన నేపథ్యంలో కౌన్సిలర్ కళావతి ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## అనంతగిరిలో మండల సర్వసభ్య సమావేశం



అనంతగిరి : మండల కేంద్రం నందు గురువారం అనంతగిరి మండలపరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం అనంతగిరి మండల పరిషత్ అధ్యక్షులు గుజ్జెల పైడితల్లి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో అనంతగిరి ఎంపీటీసీ సభ్యులు దీసరి గంగరాజు మాట్లాడుతూ గత సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేసి పంపిస్తున్నాము అవి ఏమి జరుగుతున్నాయి. మనం ఎప్పుడూ తీర్మానాలు చేయడం జరుగుతుంది అని అన్నారు. దీనిపై మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ మధుసూధనరావు గత సమావేశంలో తీర్మానం చేసినవన్ని సభ్యులకు వినిపించారు. అనంతగిరి బొడ్డచెట్టు కోలనీ అన్యక్రాంతమునకు గురి అవుతుందని గత సమావేశంలో తీర్మానం చేశాము. అదేమిటి జరిగింది అని అడుగగా దీనిపై రెవెన్యూ ఇన్ స్పెక్టరు వారు విచారణ జరుపుతున్నారు. విచారణ రిపోర్ట్ ఇస్తామని మండల తహసీల్దార్ సీనియర్ అసిస్టెంట్ కృష్ణరావు చెప్పారు. అలాగే రొంపల్లి పంచాయతీ పెదరాభ గ్రామంలో కొంతమంది భూస్వాములు గిరిజనులకు మభ్య పెట్టి ఎకర భూమి అని చెప్పి ఎక్కువ భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఇటువంటివి రెవిన్యూ అధికారులకు తెలియకుండా ఎలా జరుగుతాయి అని అధికారులను అడిగారు. ఈ విషయంపై అనంతగిరి తహసీల్దారు విచారణ జరిపి యున్నారని సబ కలెక్టరు వారికి రిపోర్ట్ పంపిస్తున్నారని రెవిన్యూ అధికారి తెలిపారు. రొంపల్లి పంచాయతీ లో ప్రభుత్వం ఇస్తున్న సిసి రహదారులు తీర్మానాలు ఎవరు ఇస్తున్నారు. ఏ పనులకు ఇస్తున్నారో ప్రజా ప్రతినిధులుకు తెలియకుండా జరుగు తుందని. పనులు ఎవరుచేస్తున్నారో తెలియడం లేదని ఇలాఉంటే ప్రజాప్రతినిధులు (ఎంపీ టీసీలు) ఎందుకని రొంపల్లి ఎంపీటీసీ శ్యాంసన్ అన్నారు. ఈ సమావేశంనకు ఎంపీడీఓ యన్.రమేష్ రామన్ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు కొట్యాడ అప్పారావు, స్టేట్ ఫైనాన్స్ డైరెక్టర్ బూరిజ లక్ష్మీ, ఉపాధ్యక్షుడు గుండన్న భీంపోలు.గుమ్మకోట. యన్ఆర్ పురం. పెదబిడ్డ. రొంపల్లి. అనంతగిరి. టోకురు. బొర్రా ఎంపీటీసీలు, పల్లి సరస్వతి, కొర్రకొండమ్మ, సోము నాయుడు, దీసరి గంగరాజు, శోభవీరభద్రరాజు జన్నిలక్ష్మీ, వివిధ పంచాయతీల సర్పంచ్‌లు, మండల అధికారులు ఈఓఆర్‌డి మల్లేశ్వర్రావు, ఎంఈఓ యల్.బి.వెంకటరావు, ఏఓ పావని ఐసిడిఎస్ అధికారిణి శారద, గృహనిర్మాణ శాఖ ఏఈ రవి, మండల ఇంజనీరింగ్ అధికారి మాణిక్యం, ట్రైబల్ వెల్ఫేర్ ఏఈ అప్పల నాయుడు, పంచాయతీ కార్యదర్శులు, మండలంనకు చెందిన అందరు అధికారులు పాల్గొన్నారు.

## సేవతోనే మానవ జీవితం సార్ధకత

### స్వామి యోగీషానంద



విశాఖపట్నం: భారత వికాస్ పరిషత్ విశాఖనగరశాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం జగదాంబ జంక్షన్ దరి రోటరీ గ్రాండీయర్‌లో ఘనంగా జరిగింది. 2018-19కు గాను అధ్యక్షులు శేఖర మంత్రి ప్రభాకరరావు, కార్యదర్శిగా సిహెచ్.వి.సత్యనారాయణ, కోశాధికారిగా పి.భాస్కర్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రామకృష్ణ మిషన్ ప్రతినిధి యోగీషానంద స్వామీజీ హాజరై జ్యోతిని వెలిగించి భారతమాత, వివేకానంద చిత్రపటాలకు పూలమాలలు వేసి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారాన్ని ప్రారంభించారు. అనంతరం పూజ్యశ్రీ యోగీషానంద స్వామిజీ ప్రసంగిస్తూ నిస్వార్ధ సేవతోనే మానవ జీవితం సార్ధకత అవుతుందన్నారు. వేదభూమిగా, కర్మ భూమిగా భారతదేశం ఉన్నత శిఖరాలను అధిరోహించిందని పేర్కొన్నారు. వివేకానందుని ఆశయాలతో భారత వికాస్ పరిషత్ జాతీయస్థాయిలో, రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. నూతన కార్యవర్గం సంస్థ ఉన్నతికి కృషి చేయాలని కోరారు. బివిపి జాతీయస్థాయి ఉపాధ్యక్షులు రమేష్‌చంద్ జైన్ నూతన కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, వి.సన్యాసిరాజు, డి.సూర్యప్రకాశ రావు, బివిపి సీనియర్ సభ్యులు పి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## నిషేధిత భూముల జాబితాలోకి ప్రైవేట్ భూములను చేర్చడం నేరపూరిత చర్య

అటువంటిది ప్రజలకు అవసరమైన ఇళ్ల విషయంలో ఎందుకు శ్రద్ధ చూపలేకపోతోందని ఆయన ప్రశ్నించారు. ప్రజలను పది సార్లు కార్యాలయాల చుట్టూ తిప్పించరాదన,వారికి అవగాహన కల్పించేందుకు ఓర్పు, సహనంతో పని చేయాలని రెవెన్యూ ఉద్యోగులకు హితవు పలికారు. జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, జాయింట్ కలెక్టర్ జి. సృజన, పాడేరు సబ్ కలెక్టర్ బాలాజీ, ఆర్‌డివోలు, తహశీల్దార్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## జై.. జవాన్..

సమస్యలు చెబుతున్నారు. విద్య, వైద్యం, ఉద్యోగావకాశాలు, నీళ్లు.. తదితర సమస్యలన్నీ పరిష్కరించడానికి ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉండాలి. ప్రజలపై ప్రభుత్వాలకు ప్రేమకావాలి. ఒక్కరోజు ఎమ్మెల్యేగా, ఒక్కగంట సీఎంగా.. ఒక్కరోజు ఎంపీగా ఉన్న వాళ్లెవరైనా రిటైర్ అయితే వాళ్లకు జీవితకాలం పెన్షన్ వస్తోంది. కానీ, ఇక్కడ ఉద్యోగులు 30 ఏళ్లు పనిచేసినా గానీ ఈ స్కీమ్‌తో వాళ్లకు పెన్షన్ వచ్చే ఆధారాన్ని భయాందోళనలోకి నెట్టేశారు. వారిని పట్టించుకొనే నాథుడు లేరు. వాళ్ల కోసం నేను పోరాటం చేస్తా. మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెరిగే వరకూ జనసేన వారికి అండగా నిలుస్తుంది. ప్రజా వ్యతిరేక పనులు చేయడం వల్లే తెలంగాణలో తెదేపా మట్టికొట్టుకుపోయింది. ప్రజా సమస్యల్ని పక్కనబెట్టి పార్టీ ప్రయోజనాలను కాపాడుకుంటామంటే ఇక్కడా అదే పరిస్థితి దాపురిస్తుంది. ఇప్పటికైనా కళ్లు తెరిచి ఉద్దానం కిడ్నీ సమస్యపై దృష్టి పెట్టడంతో పాటు యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేలా ప్రణాళికలు చేయండి. మేం మద్దతుగా నిలబడతాం.

పోటీ చేయనందుకు బాధపడుతున్నా..

2014 ఎన్నికల్లో పోటీ చేయకపోవడానికి కారణం.. ఓట్లు చీలకుండా ఒక బలమైన ప్రభుత్వం ఏర్పడుతుందని. అలాగైతే.. మన గొంతు విన్పిస్తుందని. కానీ ఆనాడు నేను చేసిన పనికి ఈ రోజు చింతిస్తున్నాను. బాధపడుతున్నా. ఎందుకు నేను కొద్ది స్థానాల్లోనైనా పోటీచేయలేదే అని ఇప్పుడు చాలా బాధగాఉంది. అణగారిన, నిర్లక్ష్యానికి గురైన వర్గాలకు ప్రభుత్వాలు అండగా నిలబడాలి. పరిశ్రమ స్థాపించేటప్పుడు 70 శాతం మెజార్టీ ప్రజల అభిప్రాయం తీసుకోవాలి. దాంతో పాటు సభలు పెట్టాలి. తీర్మానాలు చేయాలి. పునరావాస చర్యలు చేపట్టకుండా ప్రాజెక్టులు కడితే మళ్లీ సోంపేట థర్మల్ ప్రాజెక్టు ఉదంతాలే పునరావృతమవుతాయి అని అన్నారు

## చమురు కంపెనీలకు కేంద్రం షాక్?

భారాన్ని మోయక తప్పని పరిస్థితి రాబోతోంది. విమర్శలకు తావు లేకుండా ప్రభుత్వ, ప్రైవేటు కంపెనీలపై ఈ భారం పడబోతోంది. ఇది అమలైతే పెట్రోలు, డీజిల్ ధరలను అదుపులో ఉంచవచ్చునని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది.

దేశీయ చమురు క్షేత్రాల నుంచి చమురును ఉత్పత్తి చేసే చమురు సంస్థలు అంతర్జాతీయ ధరల ప్రకారం చమురును అమ్ముతున్నాయి. ఇటువంటి కంపెనీలు అంతర్జాతీయ చమురు ధరలు ఒక బ్యారెల్‌కు 70 అమెరికా డాలర్ల కన్నా ఎక్కువ అయినపుడు ఆర్జించే అదనపు ఆదాయంలో కొంత భాగాన్ని ప్రభుత్వానికి ఇవ్వవలసి ఉంటుంది. ఈ విధంగా వచ్చిన సొమ్మును ప్రభుత్వం రిటెయిలర్లకు ఇస్తుంది. చమురు ధరలు నిర్దిష్ట స్థాయిని దాటినపుడు రిటెయిలర్లకు ఈ సొమ్మును ఇస్తుంది. దీంతోపాటు ఎక్సయిజ్ డ్యూటీలో కూడా తగ్గింపులు ఉంటాయి. ఫలితంగా వినియోగదారులకు ఉపశమనం లభిస్తుంది. రిటెయిల్ ధరలపై స్పష్టమైన ప్రభావం కనిపించేవిధంగా రాష్ట్రాలు అమ్మకపు పన్ను లేదా వ్యాట్‌ను తగ్గించాలని కూడా కేంద్రం కోరుతుంది.

## తూత్తుకుడి ప్లాంట్‌కు విద్యుత్ సరఫరా నిలిపివేత

తెల్లవారుజామున 5 గంటల నుంచి ప్లాంట్‌కు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. స్టెరిలైట్ పరిశ్రమకు వ్యతిరేకంగా మంగళవారం తూత్తుకుడి కలెక్టరు కార్యాలయాన్ని ఆందోళనకారులు ముట్టడించారు. వీరిని అదుపు చేసేందుకు పోలీసులు కాల్పులు జరపడంతో ఇది హింసాత్మకంగా మారింది. పోలీసుల కాల్పుల్లో 13 మంది మృతిచెందారు. ఆందోళనల దృష్ట్యా పరిశ్రమలో ఉత్పత్తిని నిలిపివేయాలని తమిళనాడు కాలుష్య నియంత్రణ మండలి ఆదేశించింది. ప్లాంట్ లైసెన్స్‌ను పునరుద్ధరించేంత వరకూ ఎలాంటి కార్యకలాపాలు చేపట్టరాదని స్పష్టం చేసింది. అయితే ఈ ఆదేశాలను పక్కనబెట్టి పరిశ్రమలో ఉత్పత్తిని ప్రారంభించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు కాలుష్య నియంత్రణ మండలి దృష్టికొచ్చింది. దీంతో స్పందించిన మండలి.. ప్లాంట్‌కు విద్యుత్ సరఫరాను నిలిపివేసింది.

మరోవైపు ఆందోళనల నేపథ్యంలో ట్యుటికోరిన్‌లో ఇంటర్నెట్ సేవలను ఐదు రోజుల వరకు నిలిపివేశారు. ట్యుటికోరిన్‌తో పాటు తిరునెల్వేలి, కన్యాకుమారిలోనూ అంతర్జాల సేవలు పనిచేయవని అధికారులు స్పష్టం చేశారు. సోషల్‌మీడియా ద్వారా ఎలాంటి వదంతులు వ్యాపించకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. తిరిగి మే 27న సేవలను పునరుద్ధరిస్తామన్నారు.

## కేన్సర్ ఆస్పత్రిలో బీఎంటీ యూనిట్ ప్రారంభం

బసవతారకం కేన్సర్ ఆస్పత్రిలో బీఎంటీ యూనిట్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఛైర్మన్, మేనేజ్‌మెంట్ ట్రస్టీ నందమూరి బాలకృష్ణ పాల్గొన్నారు. ఈసందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. క్యాన్సర్‌పై రాష్ట్ర ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలు కలిసి పని చేయాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో చెప్పగలిగే వైద్యులు, సెలబ్రెటీలు ఇందులో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. మొదట 40 బెడ్స్‌తో ప్రారంభించిన ఈ ఆస్పత్రిని అంచలంచలుగా విస్తరిస్తూ.. ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు బాలకృష్ణ వివరించారు. జీహెచ్‌ఎంసీకి ఆస్పత్రి చెల్లించాల్సిన రూ.6 కోట్లు ఆస్తి పన్నును రద్దు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. క్యాన్సర్ అని తెలియగానే...ఆ భయంతోనే సగం ప్రాణం పోతుందని..ఆ భయాన్ని పోగొట్టేందుకు...ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్న విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాల్సి ఉందని మంత్రి కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ప్రజలకు సేవలు అందిస్తున్న ఆస్పత్రులు, ట్రస్టులు, చారిటీలకు ఆస్తి పన్ను నుంచి మినహాయింపు ఇస్తూ జీవో ఇస్తామని మంత్రి చెప్పారు. ఇలా చేయడం వల్ల ప్రభుత్వాలు మారినా...అమలయ్యేందుకు వీలుగా జీవో ఇస్తామని వివరించారు. నాన్నగారి స్ఫూర్తితోనే సీఎం కేసీఆర్.. తన కొడుకుకి తారకరామారావు అని పేరు పెట్టారు అని ఈ సందర్భంగా బాలకృష్ణ అన్నారు.

## ప్రధాని కావాలని లేదని 20ఏళ్ల క్రితమే చెప్పా!

కొనియాడారు. తెలంగాణలో తెదేపా తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. హైదరాబాద్ నగరం అభివృద్ధిలో తెదేపా కృషి ఎంతో ఉందన్నారు. ఒకప్పుడు హైదరాబాద్‌లో తాగునీరు లేని పరిస్థితి ఉండేదని, ఈ రోజు మహానగరంగా మారిందంటే తెదేపా చేసిన కృషే అందుకు కారణమన్నారు. దేశంలోనే నంబర్ 1గా పేరొందిన బేగంపేట విమానాశ్రయం తెదేపా హయాంలో నెలకొల్పిందేనని గుర్తు చేశారు. రాష్ట్రమంతా రహదారులను వెడల్పు చేసినట్టు చెప్పారు. హైదరాబాద్ చుట్టుపక్కల అభివృద్ధి జరుగుతోందంటే గతంలో తాము చేసిన కృషి ఫలితంగానే అన్నారు. భావితరాల భవిష్యత్తు కోసమే హైటెక్ సిటీ నిర్మించామని, విద్యకు ప్రాధాన్యం ఇచ్చి.. సైబరాబాద్ నగరానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రపంచమంతా తిరిగానన్నారు. రాష్ట్రంలో పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దుచేసింది ఎన్టీఆరేనని, తెదేపా పార్టీ తెలంగాణ గడ్డపైనే పుట్టిందని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం విభజన హామీలను అమలుచేయకుండా తెలుగు రాష్ట్రాలకు అన్యాయం చేసిందని ఆరోపించారు.

నాకు ప్రాణభిక్ష పెట్టింది తిరుమల వెంకన్నే..

తెలుగుజాతికి న్యాయం జరగాలనే ఇటీవల కర్ణాటకకు వెళ్లానన్నారు. రాష్ట్రానికి న్యాయం కోసం అందరినీ కూడగట్టి ధర్మపోరాటం చేస్తానని వెల్లడించారు. తెలంగాణలో తెదేపాను కాపాడుకుంటానని చంద్రబాబు ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. తెదేపా శ్రేణులు ఏడాది పాటు పూర్తిగా పార్టీ కార్యక్రమాలకే అంకితం కావాలని పిలుపునిచ్చారు. తిరుమల వెంకన్న ఆభరణాలు తన వద్ద ఉన్నాయని కొందరు ఆరోపిస్తున్నారని, తనకు ప్రాణభిక్ష పెట్టింది తిరుమల వెంకటేశ్వరస్వామేనన్నారు. నక్సలైట్లు 24 క్లేమోర్లు ప్రయోగించినా స్వామి దయ వల్ల తనకేం కాలేదని గుర్తు చేసుకున్నారు.

## ముగిసిన టెట్ దరఖాస్తు గడువు

(మ్యాథ్స్,సైన్స్)కు 76,180 మంది, పేపర్ 2ఏ(ఇంగ్లీషు)కు 11,015 మంది, పేపర్ 2ఏ లాంగ్వేజ్ టీచరల్‌కు 59,469 మంది, పేపర్ 2బీకు 16,145 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అభ్యర్థుల సందేహాల నివృత్తి కోసం ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ ద్వారా సమాధానాలు ఇచ్చామని తెలిపారు. 4 పరీక్షా కేంద్రాల ఎంపికకు సంబంధించి అభ్యర్థుల మొబైళ్లకు సంక్షిప్త సందేశాలు పంపామని వెల్లడించారు. ఈ నెల 25 నుంచి29 వరకు ఆన్‌లైన్‌లో తమకు నచ్చిన జిల్లా కేంద్రాన్ని అభ్యర్థులు ఎంపిక చేసుకునే అవకాశం కల్పించామని వివరించారు. సదరు జిల్లాల్లో అభ్యర్థులు పరిమితికి మించితే తదుపరి జిల్లా కేంద్రం ఎంపిక చేసుకునే వీలు కల్పించినట్లు చెప్పారు.ఇంప్రూవ్ మెంట్ కోసం ఇంతకుముందు టెట్ ఉత్తీర్ణులైన వారు అత్యధికంగా తిరిగి దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఈ నెల 25 నుంచి ఆన్‌లైన్‌లో మాక్‌టెస్ట్ నిర్వహించనున్నట్లు మంత్రి గంటా వివరించారు.

# 1800 కోట్లతో అభివృద్ధి పనులు

- నియోజకాభివృద్ధికి సీఎం కృషి ఎనలేనిది
- ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలి
- మినీ మహానాడులో మంత్రి అయ్యన్నపాత్రుడు




నర్సీపట్నంః నర్సీపట్నం నియోజకవర్గంలో నాలుగేళ్లలో 1800 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. గురువారం నర్సీపట్నంలో మినీ మహానాడు నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ రాష్ట్రంలో 54 లక్షల పింఛన్లు, వచ్చే జూన్‌లో మరో 3 లక్షల పింఛన్లు అందజేస్తున్నామన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. సుజల స్రవంతికి 2046 కోట్లు వెచ్చించారని, దీని వల్ల జిల్లాలో ఒక లక్షా 50 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు, యలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని కార్యకర్తలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమం అభివృద్ధి పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లడం ద్వారా వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపునకు దోహదపడాలని కోరారు.

మినీ మహానాడు పరిశీలకులు తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చంద్రమౌళి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి బుద్ద నాగజగదీష్, మున్సిపల్ వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు, నాలుగు మండలాల ఎంపిపిలు, జెడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షుడు, నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, అయ్యన్న యువసేన అధ్యక్షుడు విజయ్‌బాబు, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఏయూను సందర్శించిన జపాన్ విశ్వవిద్యాలయం బృందం



ఆంధ్రవిశ్వవిద్యాలయంః ఏ.యూ.ను జపాన్‌కు చెందిన టొయామా విశ్వవిద్యాలయం ప్రతినిధుల బృందం గురువారం ఉదయం సందర్శించింది. ఏయూ జపాన్ అధ్యయన కేంద్రాన్ని సందర్శించి, జపాన్‌కు చెందిన పలు పుస్తకాలను జపాన్ అధ్యయన కేంద్రానికి బహూకరించారు. అనంతరం జపాన్ అధ్యయన కేంద్రంలో ఏర్పాటు చేసిన మౌళిక వసతులను పరిశీలించారు.

వర్సిటీ రెక్టార్ ఆచార్య కె.గాయిత్రీ దేవి మాట్లాడుతూ జపాన్ సంసృతి, సంప్రదాయాలను తెలుసుకోవడానికి, అవగాహన పొందడానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపకరిస్తాయన్నారు. పరస్పరం ఆలోచనలు పంచుకునే అవకాశం కలుగుతుందన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ టొయామా విశ్వవిద్యాలయంతో ఏయూ సంయుక్తంగా పనిచేసే అవకాశం కలుగుతుందన్నారు. రాష్టముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైతం జపాన్ దేశంతో కలసి పనిచేయడానికి ఆసక్తి చూపుతున్నారన్నారు.

ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామ మోహన రావు మాట్లాడుతూ జపాన్, భారత్‌ల మధ్య అనేక సారూప్యతలు ఉన్నాయని, భాష అవరోధంగా ఉండేదని, జపాన్ అధ్యయన కేంద్రం ఏర్పాటుతో దీనిని అధిగమించడం సాధ్యపడుతోందన్నారు.

కార్యక్రమంలో జపాన్ అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య డి.వి.ఆర్ మూర్తి, జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ చల్లా రామకృష్ణ, పాలక మండలి సభ్యులు ఆచార్య జి.శశిభూషణ రావు, టొయామా విశ్వవిద్యాలయం ప్రతినిధులు హిరోకి షినోహర,హిరోకి ఓజినో, కెంటా ఫ్యుజి తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఆచార్యులు హిరోకి షినోహర టొయామా విశ్వవిద్యాలయంపై వివరించారు.

# కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యం

- ఎంపిఎమ్ ట్రస్టు ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ
- సీతంపేటలో వైద్య శిబిరం
- శిబిరంలో పాల్గొన్న జిమ్‌సర్, గీతం కళాశాల వైద్య సిబ్బంది



విశాఖపట్నంః రాష్ట్ర శాసన మండలి సభ్యుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఇటీవల ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి గురువారం స్థానిక సీతంపేటలోని 13వ వార్డు కమ్యూనిటి హల్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.

అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా ఎమ్‌పిఎమ్ ట్రస్టు ఉచిత వైద్య శిబిరాల నిర్వహణపై దృష్టి నిలిపిందన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులు ఈ వైద్య సేవలు పొందాలన్నారు. ఈ శిబిరంలో మూత్రపిండాల సమస్యలు, స్త్రీల సమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు. ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా స్థానికలలో అధిక శాతం మంది కంటి సమస్యలు, వినికిడి సమస్యలతో బాధ పడుతున్నట్లు వైద్యలు గుర్తించారు. గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా గురువారం 220 మందికి దంత పరీక్షలు, 150 మందికి కంటి వైద్య పరీక్షలు, 200 మంది స్త్రీ సంబంధిత పరీక్షలు, 200 మంది సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయుకులు ఇమంది రమణ, ఇమంది వెంకటలక్ష్మి, వానపల్లి రవికుమార్, కె.రమ, ఎల్.కృష్ణ, ట్రస్ట్ నిర్వాహకులు ఆళ్ళ శ్రీనివాసు, పి.వి.రామారెడ్డి, శంకరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జోడుగుళ్ళు శ్రీ బంగారమ్మ, కుంచాలమ్మ, మంచాలమ్మ పండుగ మహోత్సవం





సబ్బవరం: మండల కేంద్రంలో జోడుగుళ్ళు శ్రీ బంగారమ్మ, కుంచాలమ్మ, మంచాలమ్మ పండగ మహోత్సవం ఘనంగా జరిగింది. గురువారం ఉదయం నుండి భక్తులు గుడి వద్ద బారులు తీరి అమ్మవార్లకు పూజలు జరిపి తమ తమ మొక్కులు చెల్లించుకున్నారు. గుడి వద్ద తీర్థ ప్రసాదములు, మంచినీరు, మజ్జిగ విరివిగా పంపిణీ చేయడం జరిగింది. విద్యుత్ దీపాలం కరణ, భారీ లైటింగ్‌తో జోడుగుళ్ల వద్ద దీపాలం కరణ జరిగింది. ఈ పండుగ మహోత్సవం జోడుగుళ్ళు పెదనాయుడుపాలెం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో జరిగింది. సాయంత్రం తప్పెట గుళ్ళ, చిటెకల భజనలతో, భారీ మందు గుండు సామగ్రితో అమ్మవార్ల పండగ అత్యంత వైభవంగా జరిగింది. సాయంత్రం 6 గంటల నుండి డ్యాన్స్ బేబి డ్యాన్స్ కార్యక్రమం, అనేక సాంస్కృతిక కార్య క్రమాలు జరిగాయి. మొత్తం మీద ఈ పండగ మహోత్సవం చూపరు లను ఎంతగానో ఆకట్టుకుందని చెప్పవచ్చు.

## గొందేశివానిపాలెంలో స్వచ్ఛమైన త్రాగునీరు ప్లాంటును ప్రారంభించిన కోరమండల్ యాజమాన్యం



గాజువాక: జీవీయంసీ 46వ వార్డు గొందేశి వానిపాలెం గ్రామంలో సామాజిక కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛమైన త్రాగునీరుప్లాంట్(ఆర్.ఓ)ను కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ యాజ మాన్యం గురువారం ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి సంస్థకు చెందిన ఎడ్జిక్యూటివ్ వైస్‌ప్రెసిడెంట్ అకుర్ అల్వి, వైస్‌ప్రెసిడెండ్(హెడ్ మాన్యుప్యాక్చిరింగ్ వైజాగ్) ఎమ్.కుమరేషన్, సీనియర్ జి.యం. (హెచ్‌ఆర్) కె.రంగ కుమార్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లా డారు. ఎడ్జిక్యూటివ్ వైస్‌ప్రెసిడెంట్ అకుర్ అల్వి మాట్లాడుతూ సి.యస్.ఆర్ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు.

విద్య, వైద్యం, క్రీడలు, శిక్షణ తదితర అంశాలలో గ్రామస్తులకు బాసటగా కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ నిలుస్తుందని అన్నారు. వీటిని పరిసరప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి, మహెష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇగ్నో మేనేజ్‌మెంట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానం

విశాఖపట్నం : ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం, జూలై 2018 సంవత్సరానికి మేనేజెమెంట్ కోర్స్ (యమ్.బి.ఏ) ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తుంది. దరఖాస్తు చేయడానికి ఆఖరు తేది జూన్ 1వ తేదీ ప్రవేశ పరీక్ష: ది. 24 జూన్ ఆదివారము నిర్వహిస్తారు.

యమ్.బి.ఏ ప్రవేశ పరీక్ష రాయడానికి అర్హతలు: 1. 50% మార్కులతో ఏదేని డిగ్రీలో పట్టభద్రులై వుండాలి (ఎస్.సి/ ఎస్.టి./ఒ.బి.సి. అభ్యర్దులకు 45%) లేదా ఇంజనీరింగ్ / మెడిసిన్ /CA/ ICWAI/ కంపెనీ సెక్రటరీషిప్/ న్యాయశాస్త్రంలో పట్ట భద్రులై వుండాలి. మరియు 2. ఇగ్నో నిర్వహించే ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి. అధ్యయన కేంద్రాలు మరియు ప్రొస్పెక్టస్:- ఇగ్నో ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నంలో గాని లేదా ఇగ్నో అధ్యయన కేంద్రాలు ఉన్న డా. లంకపల్లి బుల్లయ్య కళాశాల, విశాఖపట్టణం, ఐడియల్ కళాశాల, కాకినాడ మరియు ప్రభుత్వ డిగ్రి కళాశాల, రాజమండ్రి లలో ప్రొస్పెక్టస్ రూ. 1000/- చెల్లించి కొనుగోలు చేయవచ్చు. మరిన్ని వివరాలకు ఉషోదయ జంక్షన్, యమ్.వి.పి. కాలనీలో ఉన్న ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని ఫోన్ నెంబర్లు : 0891-2511200/300/400 లేదా సెల్: 84990 84428లలో సంప్రదించవచ్చు.

# జూన్ మాసాంతానికల్లా నిషేధిత భూముల జాబితాను ఖరారు చేయాలి

## జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం: జూన్ మాసాంతానికల్లా విమర్శలకు తావులేని 22 ఏ నిషేధిత భూముల జాబాతాను ఖరారు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులతో ఆయన సమావేశమై జిల్లాలో అమలుచేస్తున్న రెవెన్యూ కార్యక్రమాల ప్రగతిని సమీక్షించారు.

22ఏ నిషేధిత భూముల జాబితా, అనాదీనం భూములు, నివాస స్థలాలు క్రమబద్ధీకరణ, పట్టాల పంపిణీ, ఎలియెనేషన్ కేసులు, మీ కోసం గ్రీవెన్సులు, ముఖ్యమంత్రి హామీలు, లోన్ ఎలిజిబిలిటీ కార్డుల పంపిణీ తదితర అంశాలను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 22ఏ నిషేధిత భూముల జాబితాలో ప్రైవేటు భూములు చేర్చినట్లు పలు ఫిర్యాదులు అందాయన్నారు. ఈ ఫిర్యాదులు అన్నింటినీ పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు. అదేవిధంగా అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి ఈ జాబితాపై చర్చలు జరిపి ప్రజల నుండి అందే విజ్ఞాపనలను పరిగణలోకి తీసుకుని తుది జాబితాలను జూన్ మాసాంతానికల్లా ఖరారు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.

నివాసిత స్థలాలు, పట్టాలు పంపిణీ పనులకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలన్నారు.

పలు ప్రభుత్వ ఉత్తర్వు లకు అనుగుణంగా భూముల క్రమబద్ధీకరణ పనులను నవనిర్మాణదీక్ష కార్యక్రమంలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు జారీకై అందిన ప్రతిపాదనలను సాధ్యమైన మేర త్వరగా పరిష్కరించి పట్టాల పంపిణీకి రంగం సిద్ధం చేయాలన్నారు. భూముల ఎలియనేషన్ కేసులకు సంబంధించి 112 పెండింగ్‌లోనున్నాయని, వీటిని కూడా జూన్ మాసాంతానికల్లా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కౌలు రైతులకు లోన్ ఎలిజిబిలిటీ కార్డు జారీపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.

ముఖ్యమంత్రి హామీ అమలుకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని అధికారులకు ఆయన సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జి.సృజన, పాడేరు సబ్ కలెక్టర్ బాలాజీ, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్ధార్లు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన



సింథియా: జీవీయంసీ 49వ వార్డు చింతల్లోవ ఆకుల వారివీధిలో అభివృద్ధి పనులకు వార్డు తెదేపా అధ్యక్షులు మజ్జి సోమేష్ గురువారం శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మజ్జి సోమేష్ పాల్గొని మాట్లాడుతూ సుమారు రూ.6 లక్షల ప్రభుత్వ నిధులతో సిసిరోడ్లు నిర్మాణపనులకు శంకు స్థాపన చేసినట్లు తెలిపారు. త్వరిత గతిన పనులను పూర్తిచేసి స్థానికులకు వినియోగంలోనికి తీసుకు రావాలని గుత్తె దారునికి ఎమ్మెల్యే గణబాబు ఆదేశాలను జారీ చేసినట్లు తెలిపారు. పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే పి.గణబాబు చొరవతో వార్డులో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు తెదేపా ఉపాధ్యక్షులు మజ్జిమాలినాయుడు, నాయకులు జోజిబాబు, జన్మభూమికమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గంటాలమ్మ అమ్మవారి పండుగ సందర్భంగా భారీ అన్న సమారాధన



**అచ్యుతాపురం: మండలంలోని మత్స్యకార గ్రామమైన పూడిమడకలో గురువారం శ్రీ గంటాలమ్మ అమ్మవారు పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూడిమడక ఎంపీటీసీ ఉమ్మడి కాసులమ్మ అప్పారావు ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.**


**శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానం.. సింహాచలం.. విశాఖపట్నం జిల్లా**

**ఆర్.సి.నెం.సి3/01/2018, తేది. 21.05.2018**

**ఫోన్: 2764949, సెల్ నెం. 9959446669**

**బహిరంగ వేలం ప్రకటన**

శ్రీ స్వామివారి దేవస్థానంనకు సంబంధించి సర్వే నెం.275లోని తిరగళ్ళోవ నందు ఎ॥82.32 సెం॥లు విస్తీర్ణములో గల 16 బిట్లు జీడితోట ఫలసాయము, బగాదిలోవ నందు ఎ॥13.00 సెం॥ విస్తీర్ణములో గల బిట్లు జీడితోట ఫలసాయము, జీలుగులోవ నందు ఎ॥29.00 సెం॥ల విస్తీర్ణములో గల 7 బిట్లు జీడితోట ఫలసాయము, పెదలోవ నందు ఎ॥38.87 సెం॥ల విస్తీర్ణములో గల 7 బిట్లు జీడితోట ఫలసాయము, బొడ్డేటిలోవ నందు ఎ॥17.50 సెం॥ల విస్తీర్ణములో గల 3 బిట్లు జీడితోట ఫలసాయము మరియు సోలరాయి నందు ఎ॥7.48 సెం॥ల విస్తీర్ణములో గల జీడితోట ఫలసాయమును, పెదలోవ యందు సుమారు ఎ॥4.14 సెం॥ల విస్తీర్ణము గల జీడి, మామిడితోటల ఫలసాయాన్ని, సర్వే నెం. 241లోని ఎ॥2.22 సెం॥ల, సర్వే నెం. 242లోని ఎ॥0.76 సెం॥లు, సర్వే నెం. 240లోని ఎ॥2.01 సెం॥ మొత్తం ఎ॥4.99 సెం॥ల జీడి ఫలసాయాన్ని, సర్వే నెం. 275లోని దుర్గానగర్ నందు గల ఎ॥10.00 సెం॥ల జీడి ఫలసాయాన్ని మరియు పెదముషిడివాడ సర్వే నెం.211లోని ఎ॥9.99 సెం॥ల వ్యవసాయ భూమిని అనుభవిచు లైసెన్సు హక్కునకు తే.12.06.2018 దిన ఉదయం గం॥ 11.00ల నుండి కొండదిగువ విజయరామరాజు కళ్యాణ మండపం నందు బహిరంగ వేలము నిర్వహించబడును.

ఇతర వివరముల కొరకు కార్యాలయం పని చేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

సం/- కె. రామచంద్రమోహన్
కార్యనిర్వహణాధికారి



**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

**ఇంజనీరింగ్ పనులు**

(1) ప్రకటన నెం. eT-Central-WAT-05-2018, తేదీ. 14.05.2018

**పని పేరు:** వాల్తేరు డివిజన్ కొత్తవలస-కిరండుల్ మార్గంలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్/అరకు వారి పరిధిలోని కొత్తవలస (EX) నుండి అరకు (IN) స్టేషన్స్ వరకు సెక్షన్ నందు 30.06.2019తో ముగిసే కాలం వరకు జోనల్ కాంట్రాక్టు సివిల్ పనులు నిర్వహించుట.

**పని విలువ సుమారు:** ₹1,10,65,007.50, బయానా: ₹ 2,05,330/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,900/-, పని పూర్తి చేయు కాలం: 12 నెలలు.

(2) ప్రకటన నెం. eT-Central-WAT-06-2018, తేదీ. 14.05.2018

**పని పేరు:** వాల్తేరు డివిజన్ యొక్క కొత్తవలస-కిరండుల్ మార్గంలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్/కోరాపుట్ వారి పరిధిలోని అరకు (EX) నుండి మల్లిగురా (IN) స్టేషన్స్ వరకు సెక్షన్ నందు 30.06.2019తో ముగిసే కాలం వరకు జోనల్ కాంట్రాక్టు (సివిల్ పనులు) నిర్వహించుట.

**పని విలువ సుమారు:** ₹ 1,06,74,440/-, బయానా: ₹ 2,03,380/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,900/-, పని పూర్తి చేయు కాలం: 12 నెలలు.

**టెండరు ముగింపు తేదీ & సమయం:** (ప.నెం. 1 & 2 కొరకు) 21.06.2018న 1330 గంటలకు.

(3) ప్రకటన నెం. eT-WAT-South-07-2018, తేదీ. 17.05.2018

**పని పేరు:** సీనియర్ డివిజన్/సౌత్/వాల్తేరు వారి పరిధిలో ఎత్తు గట్లు యొక్క సెస్సు వాలులకు మరమ్మతులు మరియు ఎత్తు గట్లపైన సెస్సునకు సంరక్షణ పని.

**పని విలువ సుమారు:** ₹ 1,49,80,684.81, బయానా: ₹ 2,24,910/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,900/-, పని పూర్తి చేయు కాలం: 06 నెలలు.

**టెండరు ముగింపు తేదీ & సమయం:** (ప.నెం. 3 కొరకు) 28.06.2018న 1330 గంటలకు.

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహాఇవ్వటమైనది.

డివిజనల్ రైల్వే మేనేజరు (ఇంజనీరింగ్), వాల్తేరు

PR-99/J/18-19

## విజయభాను సంపాదకీయం

# అజెండాలేని సమావేశం

చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ను గత నెలలో వూహాన్‌లో కలుసుకొని ఇష్టాగోష్ఠి జరిపిన ప్రధాని మోదీ ఇప్పుడు అదే తరహాలో రష్యావెళ్ళి నల్ల సముద్ర తీర నగరమైన సోచిలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో చర్చలు జరిపారు. ఈ ఇష్టాగోష్ఠికి ఏ విధమైన అజెండా ఉండదు. అవసరమైతే ప్రతినిధుల బృందాలు అందుబాటులో ఉంటాయే తప్ప, ఇరువురి నాయకుల ముఖాముఖి సంభాషణకే ప్రాధాన్యం ఉంటుంది. అమెరికా బలహీనపడటమే కాకుండా ట్రంప్ విధానాల మూలంగా ఏకాకిగా మారుతున్నది. చైనా బలమైన ఆర్థికశక్తిగా అవతరించింది. బలాబలాలు వేగంగా మారతుండటంతో అంతర్జాతీయ సంబంధాలను పునర్నిర్వచించుకోవలసిన అవసరం ఏర్పడ్డది. ఎవరితో ఏమేర అనుబంధం పెంచుకోవాలనేది ఎంచుకోవడం కూడా సవాలుగా మారింది. ఆర్థికశక్తిగా అవతరిస్తున్న భారత్‌కు కూడా విదేశాంగ విధానానికి కొత్తరూపు ఇవ్వక తప్పడం లేదు. ఈ నేపథ్యంలోనే చైనా, రష్యా నాయకులతో మోదీ సుదీర్ఘ సంభాషణలు జరిపారు. చైనా నేతతో రెండు రోజులకు పైగా సంభాషిస్తే, పుతిన్‌తో దాదాపు తొమ్మిది గంటలు మాట్లాడారు. నిర్దిష్టంగా చర్చానీయాంశాలు లేనందువల్ల, ఒప్పందాలు కూడా జరుగనందువల్ల చర్చల సారాంశమంటూ చెప్పుకోవడానికి ఏమీఉండదు. ఇందులో రెండుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలతో మాటు మారుతున్న ప్రపంచంలో తాము అనుసరించే విధానాన్ని ఒకరికొకరు వినిపించుకోవడంలో ఆశ్చర్యంలేదు. అంతర్జాతీయ ఒత్తిడులను తట్టుకుంటూ రెండు దేశాలు ద్వైపాక్షిక సంబంధాలను పటిష్టం చేసుకోవడం క్లిష్టతరంగా మారిన నేపథ్యంలో ఈ చర్చలు జరిగాయి. భారత్ రష్యా దేశాలకు తక్షణం ఎదురైన సమస్య అమెరికా ఒత్తిడిని అధిగమించడం ఎట్లా అనేది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గత ఆగస్టులో కాట్సా (సీఏఏటీఎస్ఏ) అనే చట్టంపై సంతకం చేశారు. అమెరికా శత్రువులను ఆంక్షల చట్టంతో తిప్పికొట్టడం ఈ చట్టం లక్ష్యం. ఇరాన్, ఉత్తరకొరియా, రష్యా దేశాలను దెబ్బతీయ డం తమ లక్ష్యమని ట్రంప్ అంటున్నారు. కానీ ఈ చట్టం అమలు క్రమంలో భారత్ వంటి అనేక దేశాలకు ఇబ్బందులు తప్పవు. భారత్ ఇప్పటికే ఉత్తరకొరియాకు సాగించే దిగుమతులను చాలావరకు వదులుకోవలసి వచ్చింది. ఇప్పుడు ఇరాన్ నుంచి చమురు దిగుమతులు చేసుకోవడం సమస్యగా మారుతుంది. ఇరాన్ చాబహర్ రేవు మొదలుకొని అఫ్ఘానిస్థాన్ వరకు భారత్ భారీ ఎత్తున అభివృద్ధి పథకాలను చేపడుతున్నది. అమెరికా ఆంక్షలు విధిస్తే భారత్ తీవ్రంగా నష్టపోతుంది. కొన్ని దశాబ్దాలుగా రష్యా నుంచి భారీ ఎత్తున రక్షణ సామాగ్రిని భారత్ కొనుగోలు చేస్తుంది. అమెరికా సరఫరా చేయడానికి ఇష్టపడని క్షిపణులను కూడా రష్యా అందిస్తున్నది. కీలకమైన క్షిపణి పరిజ్ఞానాన్ని కూడా లోపాయికారిగా బదిలీ చేసిందనే అభిప్రాయం ఉంది. అయినా భారత్ ఇటీవలి కాలంలో రష్యా నుంచి రక్షణ సామాగ్రిని తగ్గించుకొని అమెరికా, ఇజ్రాయెల్ నుంచి కొనుగోలు చేస్తున్నది. అయినప్పటికీ 60 శాతం రక్షణ సామాగ్రిని రష్యా నుంచి దిగుమతి చేసుకోక తప్పదు. భూమి నుంచి ఆకాశానికి ప్రయోగించే దీర్ఘశ్రేణి ఎస్-400 రకం క్షిపణులను భారీఎత్తున దిగుమతి చేసుకోవాలని భారత్ భావిస్తున్నది. చైనా తయారుచేసుకుంటున్న అధునాతన క్షిపణుల ను, యుద్ధ విమానాలను తిప్పికొట్టడానికి ఇవి ఉపయోగపడుతాయి. కానీ తాము ఆంక్షలు విధించిన దేశాలనుంచి ఏ దేశం రక్షణ సామాగ్రి దిగుమతి చేసుకుంటే, ఆ దేశంపై కూడా ఆంక్షలు విధిస్తామని అమెరికా బెదిరిస్తున్నది. ఈ మేరకు భారత్‌కు కూడా హెచ్చరికలు చేసింది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ రష్యా వెళ్ళి పుతిన్‌తో ఇష్టాగోష్ఠి జరుపడం మన ప్రయోజనాలు కాపాడుకుంటామంటూ అమెరికాకు పరోక్ష సంకేతాలు ఇవ్వడమే. మోదీ- పుతిన్ భేటీ అనంతరం వెలువడిన ప్రకటనలను గమనిస్తే అంతర్జాతీయరంగంలో ఒకటి రెండు అగ్రరాజ్యాల పెత్తనం సాగకుండా, బహుళ ధ్రువ ప్రపంచం ఏర్పడాలని భారత్, రష్యా కోరుకుంటున్న సూచనలు కనిపిస్తున్నాయి. రెండుదేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ఎత్తుకు తీసుకువెళ్ళాలని నిర్ణయించాయి. దీనిని ప్రత్యేక, విశిష్ట వ్యూహాత్మక భాగస్వామ్యంగా అభివర్ణించాయి. హిందు మహాసముద్రంలో భారత్ చుట్టుపక్కల ప్రాం తం మొదలుకొని పసిఫిక్ జలాల వరకు ప్రాబల్యం కోసం అమెరికా, చైనా పోరాడుతున్నాయి.

# వైఎస్సార్ సీపీలోకి కొనసాగుతున్న చేరికలు



ఉండి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు పోటెత్తున్నాయి. ప్రజా సమస్యలు, ప్రభుత్వ అక్రమాలపై రాజీలేని పోరాటం చేస్తున్న జననేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి మద్దతుగా నిలిచేందుకు నాయకులు, ప్రముఖులు, సామాన్యులు వైఎస్సార్ సీపీలో వెల్లువలా చేరుతున్నారు. తాజాగా విశాఖపట్నంకు చెందిన ఎంవీబీ బిల్డర్స్ అధినేత సత్యనారాయణ గురువారం వైఎస్సార్ సీపీలో చేరారు. పశ్చిమ గోదావరి జిల్లా ఉండి నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్న వైఎస్ జగన్ సమక్షంలో ఆయన పార్టీలోకి వచ్చారు. పార్టీ కండువాతో సత్యనారాయణ, ఆయన మద్దతుదారులను వైఎస్ జగన్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

విశాఖలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా సత్యనారాయణ తెలిపారు. వైఎస్ జగన్ లాంటి ప్రజాదరణ కలిగిన నాయకుడు ఎవరూ లేరని, ఆయన నాయకత్వంలో పనిచేసేందుకు పార్టీలో చేరినట్టు చెప్పారు.

**27న వైఎస్సార్ సీపీలో చేరతా: చెరుకువాడ**

పశ్చిమ గోదావరి జిల్లా అత్తిలి మాజీ శాసనసభ్యుడు, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాధరాజు తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేశారు. 27న భీమవరం నియోజకవర్గం చిన అమిరంలో వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరుతున్నట్టు విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

# గీతం ను సందర్శించిన జపాన్ బృంధం



విశాఖపట్నం : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో జపాన్ కు చెందిన ప్రతినిధులు ప్రొఫెసర్ సినహరా లైఫ్ సైన్సెస్ మరయు బయోఇంజనీరింగ్ విభాగం డిప్యూటీ డీన్, డాక్టర్ హికోసి ఓగ్ని సీనియర్ డైరక్టర్ అంతర్జాతీయ వ్యవహరాల విభాగం, టోయామా ప్రిఫక్చర్, మిస్టర్ ఫుజ్జి ఎడ్యూకేషన్ డివిజన్ టోయమ విశ్వవిద్యాలయం,దాసరి రమేష్ గురువారం సందర్శించారు. ఈ సందర్బంగా గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీ ఆద్వర్యలో ఏర్పాటైన సమావేశంలో గీతం వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గణపతి తదితరులతో సమావేశం అయ్యారు.ఈ సందర్బంగా గీతం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ గీతం అత్యున్నత ప్రమాణాలు పాటిస్తున్నందుకు గాను యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 'అటానమీ' (స్వయం ప్రతిపత్తి) హెూదాను కల్పించిందని, అలాగే కేటగిరి '1' విద్యా సంస్థగా గుర్తింపు ఇచ్చిందని తెలిపారు.గీతం విశ్వవిద్యాలయం ఔషద రంగంలో చేసే పరిశోదనలను ప్రతినిధులకు వివరించారు. బోధనతో పాటు పరిశోధనా రంగానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తుందని తెలిపారు.భారత దేశ ఔషద రంగం నుంచి ప్రాంణాంతక వ్యాధులకు మందులను కొనుగొనాల్సిన అవసరం ఉందని దీనికి విశ్వవిద్యాలయాలకు పరిశ్రమలకు మధ్య సంభందాలు దోహదపడతాయని పేర్కొన్నారు. గీతం ఇన్‌స్టిట్యూట్ ఫార్మశీ ఆద్వర్యంలో ఏర్పాటైన ఔషద రంగాలు గురించి మరియు పరిశోధనలగురించి తెలుసుకొని జపాన్ బృంధం అభినందించారు.జపాన్ బృందం ఫార్మకాలజీ, ఫార్మనాటిక్స్, బయోటెక్నాలజీ, బయోఇన్ఫర్‌మేటిక్స్,జీవ ఇంజనీరింగ్ ప్రాంతాలలో పరిశోధన కోసం గీతం ను సందర్శించారు

గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.గణపతి మాట్లాడుతూ ఔషధ పరిశోధనా రంగం దేశంలో విస్తరిస్తోందని యువత వృత్తి నిపుణతతో పాటు ఈ రంగంలో వస్తున్న మార్పులను అవగాహన చేసుకోవాలని సూచించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీ కోర్సులకు దేశ వ్యాప్తంగా డిమాండ్ పెరుగుతోందని తెలిపారు.

కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ కె.లక్ష్మి ప్రసాద్, డాక్టర్ ఎస్.పి.రావు, డాక్టర్ రాజుగోపాల్, ఆద్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదవిద్యార్ధికి చేయూతనిచ్చిన పి.వి.యస్.చారిటబుల్ సంస్థ



గాజువాక: పి.వి.యస్. చారిటబుల్ సంస్థ అధినేత పి.వి.సురేష్ ఒక పేదవిద్యార్ధికి చేయూతగా నిలిచారు. ఆమె చదువుకు అవసరమగు ఆర్థికసహాయాన్ని గురువారం అందించారు. మల్కాపురం నగరాలవీధిలో జీత్‌రమణ జీచేత్రి, జీత్‌ఛూను చేత్రి కుమార్తె కరిష్మచేత్రి కుటుంబం నివసిస్తున్నారు. అయితే ప్రమాదవసాత్తు రమణజీచేత్రి మరణించడంతో కుమార్తె కరిష్మ చేత్రి చదువు మద్యలో ఆగిపోయింది. ఆర్థిక పరిస్థితులు మెరుగుగా లేనందున ఆమె చదువు అర్ధాంతరంగా ఆగిపోవడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న పి.వి.యస్.చారిటబుల్ సంస్థ అధినేత పి.వి.సురేష్ ఆమెను వెంకన్న పాలెంలో విజ్ఞాన్ టాలెంట్ పాఠశాలలో చేర్పించారు. ఈ సంధర్బంగా సురేష్ మాట్లాడుతూ ఆమెకు అన్ని విధాలుగా ఆదుకుంటామని, అలాగే 10వతరగతి వరకు తమవంతు సహాయసహకారాన్ని అందివ్వనున్నట్లు తెలిపారు. పాఠశాల యాజమాన్యం కూడా ఆమెకు అన్ని విధాలుగా ప్రోత్సహించేందుకు ముందుకు వచ్చిందని తెలిపారు. పారిశ్రామికప్రాంతంలో పి.వి.యస్ చారిటబుల్ సంస్థ పేద కుటుంబాలకు, విద్యార్ధులకు అనేక సంక్షేమ, సేవా, ఉచితవైద్యం, రక్తదానం, ఆర్థిక సహాయం తదితర కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. ప్రతీ ఒక్కరూ పరోపకారానికి పెద్దపీట వెయాలని, అప్పుడేసమాజంలో మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు అనీల్, సంతోష్, సీరం, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## సమకవి సమయం

# విజయ రహస్యం

కాలం, ఖర్మం కలిసి రాలేదంటూ
జాతక చక్రం అనుకూలంగా లేదంటూ
జీవితంలో ప్రగతి సాధించలేకపోవుటకు
నెపాన్ని ఇతరులపై నెట్టేసి
నిమ్మకు నీరెత్తినట్లు హాయిగా
కూర్చునే వారు అధమాధములు
విజయం సాధించుటకు
తగిన మూల రహస్యం, సూత్రం
తమలోనే వున్నదని గ్రహించి
పట్టుదల, దీక్ష తపనలతో
క్రమబద్ధమైన ప్రణాళికతో
ధైర్యే సాహసే లక్ష్మీ అంటూ
ముందుకు సాగిన వారు ఉత్తములు
అనితర సాధ్యమైన విజయాలు వారికే స్వంతం

కవిత రచన :
సి . ప్రతాప్
సెల్ నెం: 90636 22665

# పంచాంగం

మాసం : జ్యేష్ట ; తిథి: ఏకాదశి రా.7.10; హస్త రా.9.31; ఉ.వ.6.12ల 7.46. శుక్రవారం 25-05-2018

**మేషం** : మీ వాగ్దాటి, నిజాయితీలు ఎదుటివారిని ఆకట్టు కుంటాయి. స్త్రీల ఆరోగ్యంలో మెళకువ అవసరం. ఆత్మీయులకు విలువైన కాను కలు అంద జేస్తారు. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు యత్నాలు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు. **వృషభం** : దీర్ఘకాలికంగా ఆగి పోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం. **మిధునం** : ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. ఫైనాన్సు, చిట్‌ఫండ్ రంగాల వారికి ఖాతాదారుల నుంచి ఒత్తిడి, చికాకులు ఎదుర్కొంటారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. **కర్కాటకం** : ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు అను కూలిస్తాయి. ప్రముఖుల కలయికతో ఒక వ్యవహారం సానుకూలం అవు తుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంట ర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధికమవుతాయి. **సింహం** :ఆత్మీ యుల మధ్య కానుకలు పరస్పరం ఇచ్చి పుచ్చుకుంటారు. నూతన వ్యాపారాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. అవ గాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. దంపతుల మధ్య కొత్తకొత్త విషయాలు చర్చకు వస్తాయి. ఖర్చులు అధికం అయినా ప్రయో జనకంగా ఉంటాయి. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. **కన్య** : నిరు ద్యోగులు ఇంట ర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగు తుంది. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటం కాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందు లెదుర్కొంటారు. **తుల** : నూతన పరిచయాలు, సంబంధ బాంధవ్యాలు మీ పురోభివృద్ధికి ఎంతగానో సహకరిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలను అధికమిస్తారు. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు అశాజనకం. **వృశ్చికం** :స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదుర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్కసారి ఆలోచించండి. చేతి వృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. ప్రేమికులకు పెద్దల నుంచి ప్రోత్సాహం, సన్ని హితుల సహకారం ఉంటాయి. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోన వుతారు. **ధనుస్సు** :ఆర్థిక వ్యవహారాలు, నూతన పెట్టుబడులకు సంబంధించి స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. నిరుద్యోగులకు మధ్యవర్తుల పట్ల అప్రమత్తత అవసరం. స్త్రీలు, గృహోప కరణాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. దూర ప్రయాణాలలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. మీ మనసుకు ఊరట, ఉల్లాసం కలిగించే సంఘటనలు జరుగు తాయి. **మకరం** : మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మనసులో భయాం దోళనలూ అనుమానాలూ ఉన్నా, ఢాంభికం ప్రదర్శించి పనులు సాఫీగా పూర్తి చేస్తారు. మీ అభిప్రాయాలకు తగిన వ్యక్తితో పరిచయాలేర్పడతాయి. స్వయం కృషితో వ్యాపారాలలో బాగా రాణిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. **కుంభం** : కుటుంబీకులతో కలిసి నూతన ప్రదేశాలను సంద ర్శిస్తారు. మిత్రుల, సహోదరుల సాయంతో మీ పనులు సులువుగా పూర్తి చేయ గలుగుతారు. వృత్తి కళా రంగాలలో మీ ప్రాధాన్యత అధికమవుతుంది. అనుకోని మార్పులు ఏర్పడ టంతో రోజువారీ మీ కార్యక్రమాలు సకాలంలో జరుగక అసహనం పెరుగుతుంది. హోటల్, క్యాటరింగ్ వ్యాపారులకు లాభం చేకూరు తుంది. **మీనం** : ఇంటా బయటా కూడా తలపెట్టుకున్న పనులకు ఆటంకాలు తప్పక పోవచ్చు. ప్రచార సాధనాలు, రవాణా రంగాల్లో మీ పెట్టుబడులు సత్ప లితాల నిస్తాయి. విహార స్థలాలు, దేవాలయాలను సందర్శిస్తారు. స్థిరచరాస్తుల అభివృద్ధికి ప్రణాలికలు



# శ్రీరామదూత శిరసా: నమామి:

అంజనేయస్వామి చరిత్ర చదివిన వారికి బ్రహ్మ చర్య వ్రతపాలన, శీలరక్షణ, బలబుద్దుల వికాసము శ్రీరామ చంద్రలవారియెడల భక్తి పూర్వకమైన దాస్య భావము మెదలైన మహత్తర గుణోపదేశము లభిస్తాయి. తనని ప్రార్ధించిన భక్తులకు వెల్లప్పుడూ సంరక్షిస్తుంటాడు. ఆస్వామి ,భూత, ప్రేత రాక్షసాదులు ఆ స్వామినామాన్ని ఉచ్చరించినంత మాత్రమే పారిపోతాయి.

స్మరణ చేస్తేనే చాలు, అనారోగ్యం కుదుటపడుతుంది. మానసిక దౌర్భగ్య సంఘర్షణలో ఆస్వామి సహకారం లభిస్తుంది. ఆయనవల్ల తులసీదాసుకు రామదర్శనం లభిస్తుంది. ఆయన్ని ధ్యానిస్తే అలౌకికమైన సిద్దులు లభిస్తాయి. ఆ స్వామి బాలబ్రహ్మచారి ఆయన పరాక్రమం ఆమోఘం.

అందుకే శ్రీ రామచంద్రుడు హనుమంతుని యశస్సు గురించి చెబుతూ, "యుద్ధంలో ఆంజనేయుడు చూపించన పరాక్రమాన్ని యముడు ఇంద్రుడు కుబేరుడు ఇతర లోకపాలకులెవరూ చూపలేరు. అన్నాడు.శ్రీ రామచంద్రునికి గెలుపు లభించడం

లో హనుమంతుని వంటి నిష్కాను పరాక్రమవంతుడి పాత్ర ఎంతోవుంది. హనుమంతుడు ఒక్కడు జీవించేవుంటే చాలు మనసంతా లేకుంటేనేం శ్రీరాముడికి తప్పక జయం లభిస్తుంది. అని యుద్ధకాండలో అంటాడు. జాంబవంతుడు, ఆయనలో వుండే శ్రీరామభక్తి కారణంగానే ఆంజ నేయుని స్మరణ అమోఘమైన ఫలాన్ని సాధిస్తుంది.జీవితంలో సమస్యలెదురై క్లిష్టపరిస్థితిలో వున్నప్పుడు కార్యసాధనకై భక్తులు శ్రీరామసమమేతుడైనా ఆ రామభక్తుని స్మరిస్తే చాలు, భక్తజనవ శంకరుడైన హనుమంతుడు వెంటనే వారి కోరికలు తీరుస్తాడు.శ్రీరామ నామాన్ని ఆంజ నేయుడు తన జీవిత సర్వస్వంగా భావించాడు. హనుమంతుడు నలుడు, నీలుడు మెదలైన వానర వీరులకు శ్రీరామనామాన్ని ఉపదేశిస్తూ "త్రాసు లోని ఒక పళ్లెంలో సమస్త మహా మంత్రా లను అనంత కోటి జ్ఞాన ధ్యాననాది సాధనా ఫలా లను ఉంచి, రెండవపళ్లెంలో కేవలం శ్రీ రామ నామాన్ని ఉంచితే చాలు అవన్ని కలిసినా సరి తూగవు" అంటాడు. శ్రీరామనామాన్ని జపించే వారిపట్ల ఆంజ నేయ స్వామి తప్పక ప్రసన్నుడై వుంటాడు. అటువంటి వారిపట్ల వారికి తనుకల్ప వృక్షమై సమస్త కోరిక లను తప్పక తీరు స్తాడు. "సమస్త రోగాములకు ఒకే ఒక దివ్యౌషథం కలదు. ఆదియే భగవ న్నామం" మనో నియంత్రణ ముఖ్యంఆధ్యాత్మిక అనేది ఎవరో అందిస్తే వచ్చేది కాదు.ఇతరులు ఎవరైనా ఒక మార్గం చూపగలరే గాని ఆ మార్గంలో గమ్యం చేరేందుకు మనబదులు నడవరు.



మన అడుగులతో మనం నవాల్సిందే.ఒకరి బదులుద మరొకరు పరీక్ష రాయడం నేరమని విద్యార్ధులకు తెలుసు. అదే విధంగా ఒకరికిబదులు మరోకరు ధ్యానం చేసినా ఫలిత ముండదు. ఆధ్యాత్మీక చింతనకు ముఖ్యం కోరికల నుండి మనసును దూరం చేయడం అని పెద్దలు చెబుతారు. నిజమే, పదునుపోయిన కత్తి పండును కోసేందుకు పనికిరానట్టే, అనవసరపు ఆర్షణలకు అల్లుకుపోయిన మనసు మంచి వైపు మళ్ళలేదు.కోరికల భౌతిక సుఖాలు, ఆకర్షణల నుండి మెదుడును, మనసును దూరం చేసినప్పుడే అది ఆధ్యాత్మిక మార్గాన్ని గ్రహించ గలుగుతుంది. ఆలోచనలకు వేసిన మసకను తొలగించుకోవాలి. అలా తొలగించ గలగినదే మననకు తొలగించుకోవాలి. అలా తొలగించినదే ధ్యానం. ఆ ధ్యానంలో వున్న విశేషాన్ని తెలుసుకుంటే ఇక మిగిలిన ఆడ్డంకులన్నీ వాటంతట అవే తొలగిపోతాయి.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

## 26 నుంచి సమాచార హక్కు చట్టంపై శిక్షణ తరగతులు



గొలుగొండః నల్గొండ జిల్లా కోదాడలో ఈ నెల 26, 27, 28 తేదీల్లో సమాచార హక్కు చట్టం వినియోగంపై శిక్షణ తరగతులు జరగనున్నట్టు సమాచార హక్కు చట్టం ప్రచార ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు జక్కు నరసింహమూర్తి తెలిపారు. గురువారం ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారాన్ని సేకరించి పోరాడటం, అధికారుల్లో జవాబుదారీతనం పెంచాలన్న లక్ష్యంతో సమాచార హక్కు చట్టంపై గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని చెప్పారు. అలాగే రెండు తెలుగ రాష్ట్రాల్లో సమాచార హక్కు చట్టం పై ఆసక్తి ఉన్న వారికి నల్గండ జిల్లా కోదాడలో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. విశాఖజిల్లాకు సంబంధించి 26, 27, 28 తేదీల్లో శిక్షణ ఉంటుందని భోజనం, వసతి కల్పిస్తామని చెప్పారు. ఆసక్తి గల వారు 8008117393 లేదా, 9392323833 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## మరుగుదొడ్ల నిధులు డ్రా చేసిన వ్యవహారంపై ఫిర్యాదు



నర్సీపట్నంః లబ్ధిదారులకు తెలియకుండా మరుగుదొడ్ల నిధులు డ్రా చేసిన వ్యవహారంపై ఆర్డీవోకు ఫిర్యాదు చేసినట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ కోఆర్డినేటర్ పెట్ల ఉమాశంకరగణేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాతవరం మండలం మన్యపురట్లలో మరుగుదొడ్ల నిర్మాణాలలో అవకతవకలు సమాచార హక్కుతో వెలుగు చూశాయన్నారు. లబ్ధిదారులకు తెలియకుండా నిధులు డ్రా చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాతవరం మండల నాయకులు అంకంరెడ్డిజమీలు, నాతవరం మండల వైసిపి నాయకులు పాల్గన్నారు.

## వెనుకబడిన విద్యార్థులకు జ్ఞానధార

రోలుగుంటః మండలంలో వివిధ పాఠశాలల నుంచి 300 మంది విద్యార్థులు జ్ఞానధారకు ఎంపిక చేసినట్లు మండల విద్యాశాఖాధికారి ఎం.కిరణ్మయి తెలిపారు. పాఠశాలల్లో వెనుకబడిన విద్యార్థులను ఎంపిక చేసి ఈ నెల 28 నుంచి వచ్చే నెల 9 వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామన్నారు. బాలికలకు స్థానిక కేజీబివిలోను, బాలురకు స్థానిక బిసి వసతి గృహంలోను శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ కాలంలో విద్యార్థులకు భోజనం, వసతి కల్పిస్తామని తెలిపారు.

## ఆదరణ పథకానికి దరఖాస్తులు చేసుకోవాలి

నాతవరంః కులవృత్తిదారులు ఆదరణ పథకంలో రుణాల మంజూరుకు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపిడిఒ యాదగిరీశ్వరరావు అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలకు చెందిన కులవృత్తిదారులు 18 ఏళ్ల నుంచి 50 ఏళ్ల లోపు వయస్సు వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వార్షికాదాయం లోబడి ఉండాలన్నారు. అలాంటి వారు మాత్రమే మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు తమ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

### అన్నదాతను ఆదుకోండి...లోక్‌సత్తా వినతి

విజయనగరం: జిల్లాలో అన్నదాతను ఆదుకోవాలని వ్యవసాయానికి సంహభాగం కల్పించాలని లోక్‌పత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ జిల్లా కలక్టర్‌హరిజవహర్‌లాల్‌ను కోరారు. గురువారం మర్యాదపూర్వకంగా వారిని కలిసిన బాబ్జీ పూలమొక్కలు, పుస్తకాలు ఇచ్చి అభినందించారు. 2018-19 బడ్జెట్‌లో ఖరీఫ్, రబీ సీజన్లుకు 91,557 కోట్ల రుణాలు ఇవ్వాలని నిర్ణయించిందని, పంట రుణాలుగా 65.163 కోట్లు దీర్ఘకాలిక రుణాలుగా 26.394 కోట్లు రూపాయలు నిర్ధేశించిందని వాటిని త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని కలక్టర్‌ను కోరారు.

### రామనారాయణంలో గోపూజోత్సవం


విజయనగరం : ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో గోపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం లక్ష్మీదేవి తిరునక్షత్రం ఉత్తరా నక్షత్రాన్ని పురస్కరించుకుని సుస్వర వేదమంత్రాల మధ్య దేవాలయం అర్చకులు చాణక్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేకా కాశీవిశ్వేశ్వరుడు తమ తల్లిదండ్రులైన మేకా వెంకటనారాయణ, సత్యవతిల జ్ఞాపకార్ధం రామనారాయణంకు ఆవు, దూడలను వితరణ గావించారు.

ఈ ఉత్సవంలో రామనారాయణం పరిపాలనాధికారి ఉమామహేశ్వరరావు, మేకా అనంతలక్ష్మి, సత్యవతి, దేవి సరోజని, సూరప్పడు, ఎం వి రమణ తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక


# ఇక ప్రజల చేతుల్లోనే

- పైలట్ ప్రాజెక్టుగా 29న ట్రాక్‌వాక్
- హాజరు కానున్న మండల ప్రజాప్రతినిధులు, అధికారులు



నర్సీపట్నంః ఇకపై గ్రామ పంచాయతీ అభివృద్ధిపై ప్రణాళిక ప్రజల అభిష్టం మేరకే జరగాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి అనుగుణంగా తూర్పుగోదావరి జిల్లా సామర్లకోటలో 13 జిల్లాలకి సంబంధించి శిక్షణ కార్యక్రమం ముగిసింది. శిక్షణలో పాల్గొన్న వేములపూడి పంచాయతీ పరిపాలనాధికారి సుబ్రహ్మణ్యంకి ముందుగా తమ గ్రామ పంచాయతీ నుండే పైలట్ ప్రారంభించాలని ఆదేశాలు అందాయి. దీంతో 29న మంగళవారం మండలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామంలో పర్యటించడానికి మండల పరిషత్ కార్యాలయంలో సన్నాహాలు చేస్తుంది. ప్రతీ వార్డుకి ఇంటింటికి వెళ్లి వారి అవసరాలు గుర్తిస్తారు. నేరుగా ప్రజల కోరిన అన్నీ ఆన్‌లైన్‌లో సాయంత్రానికే పొందుపర్చాల్సి ఉంటుంది. చర్చ అనంతరం ప్రస్తుతం పంచాయతీలో ఉన్న నిధులతో ప్రజలు కోరిన ఏయే పనులు చేపడతారో ఆన్‌లైన్‌లో చూపించాలి. మిగిలిన అవసరాలన్ని కేంద్రం ఏయే నిధులతో ఎప్పటిలోగా పనులు పూర్తి చేయగలరో తెలియజేయడం జరుగుతుంది. దీని వల్ల పరిపాలన పారదర్శకత, నిధులు ఎన్ని ఉన్నాయి. ఏయే పనులు చేస్తారో అన్ని ఢిల్లీ నుండి గల్లీ వరకూ ఆన్‌లైన్‌లో చూసుకోవచ్చు. అనంతరం అన్ని పంచాయతీలకు సంబంధించి ఇవే వివరాలు సేకరించి జూన్ 14వతేదీ లోపు ఆన్‌లైన్ చేయాలని ఆదేశాలు అందాయి. దీని వలన గ్రామం యొక్క పూర్తి స్వరూపం మారిపోయే అద్భుతం జరిగే అవకాశం ఉంది. వేములపూడిని వేదిస్తున్న మంచినీటి ట్యాంక్ సమస్యకు ఇలాగైనా మోక్షం కలుగుతుందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్సీ కోళ్లఫారం లబ్ధిదారుల సమస్యలపై వినతి



రావికమతంః కొత్తకోట ఎస్సీ కోళ్లఫారం లబ్ధిదారులు సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేన్ చైర్మన్ జూపూడి ప్రభాకరరావు, రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖా మంత్రి నక్కా ఆనందబాబు రిజిస్టర్ పోస్టు ద్వారా వినతిపత్రం పంపించినట్లు కొత్తకోట డాక్టర్ అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు మల్లేటి రాజు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 మంది లబ్ధిదారుల సమస్యలపై గతంలో చోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు, రావికమతం మండలం ఎంపిపి రామకృష్ణ, కొత్తకోట గ్రామ సర్పంచ్ నీలవేణి, జిల్లా కలెక్టర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి, మండల ఎంపిడిఒ విన్నపం ద్వారా తెలియజేసినట్లు తెలిపారు. మా కోళ్లఫారం దళితులకు సమస్య పరిష్కరించి జీవనాధారం చూపించాలని కోరారు.

## అమాయకులపై దాడులు చేయొద్దు

యలమంచిలి రూరల్ : గ్రామాల్లో పార్థివగ్యాంగ్, దొంగలు అనే అనుమానంతో అమాయకులు, మతిస్థిమితం లేని వారిపై దాడులు చేయవద్దని యలమంచిలి రూరల్ ఎస్సై రాము కోరారు. మండలంలోని పులపర్తి, పురుషోత్తపురం గ్రామాల్లో ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాట్సాప్ గ్రూపుల ద్వారా వచ్చే ప్రచారాన్ని నమ్మవద్దని కోరారు. దొంగలు తిరుగుతున్నారని, మనుషులను చంపేస్తున్నారని అంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. ఇప్పటికైనా ప్రజలు దొంగల భయాన్ని వీడి ప్రశాంతంగా నిద్రపోవాలని కోరారు.

# వదంతులు నమ్మొద్దు

కొయ్యూరు : బీహార్ తదితర గ్యాంగ్‌లు మండలంలో ఎక్కడా సంచరించడం లేదని ఎటువంటి వదంతులు నమ్మవద్దని కొయ్యూరు సిఐ ఉదయ్‌కుమార్, కొయ్యూరు, మంప ఎస్సైలు రుక్మాంగధరావు, శ్రీనివాసరావులు అన్నారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నేర ప్రవృత్తి గల గ్యాంగ్‌లు సంచరించి పసిపిల్లలను ఎత్తుకెళ్లేందుకు తిరుగుతున్నారనే సమాచారం అవాస్తవమన్నారు. ఈ వదంతులతో మతిస్థిమితం లేని వారుపై దాడులకు పాల్పడటం జరుగుతుందన్నారు. ఎక్కడైనా కొత్త వ్యక్తులు అనుమానకరంగా కనిపిస్తే తమ దృష్టికి తీసుకురావాలే తప్ప వారిపై బౌతికదాడులకు పాల్పడవద్దన్నారు.

9440904218, 9440904241, 9440904217 నంబర్లకు ఫోన్ చేసి తెలియజేయాలని సూచించారు.

## నేటి నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పల్లె బాట

### అనకాపల్లి నుండే పోటీ చేస్తానని గుడివాడ ప్రకటన

### పది రోజుల్లో అనకాపల్లిలో నివాసం



అనకాపల్లి : అనకాపల్లి నియోజకవర్గంలో శుక్రవారం నుండి వైఎస్ఆర్ పల్లెబాట నిర్వహించనున్నట్లు ఆ పార్టీ అనకాపల్లి పార్లమెంట్ నియోజవర్గ కన్వీనర్ గుడివాడ అమర్‌నాద్ ప్రకటించారు. పట్టణంలో వివేకానంద హాలులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అపోహలకు అనుమానాలకు తోవలేకుండా, అనకాపల్లి నుండే, అసెంబ్లీకి పోటీ చేస్తానని, ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. అంతేకాకుండా పది రోజుల్లో అనకాపల్లిలోనే నివాసం ఏర్పరుచుకుని పూర్తి సమయాన్ని పార్టీ కోసం, కేటాయించడం జరుగుతుందన్నారు. వైఎస్ ఆర్ పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అనకాపల్లి నుండి పోటీ చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే, కశింకోట మండలంలో ఎనుగుతుని, ఎన్‌జిపాలెం నుండి పల్లెబాటను ప్రారంభించి, జూన్ నెలాకరువరకు ప్రజల మధ్యలో ఉంటానని ప్రకటించారు. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ప్రారంభమయ్యే పల్లె బాటలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రజలతో మమేకం కావడమే కాకుండా, వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. ఎన్నికల వరకు నిత్యం పర్యటనలతో జనంలో ఉంటానని ప్రకటించారు. పార్టీల్లో ఎటువంటి దుడుకులు లేవని జగన్ నాయకత్వమే శరణ్యమన్నారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేసేవారు ఎంతటి వారైనా చర్యలు తీసుకోకో తప్పదని హెచ్చరించారు. జిల్లాకు చెందిన మంత్రి గంటా శ్రీనివాసరావు వ్యక్తిత్వం విడిచి ప్రకటనలు చేయడం దురదృష్టకరమన్నారు. బీమిలి నుండి పోటీ చేస్తానని దైర్యంగా చెప్పే సాహసం కూడా చేయలేని స్దితిలో ఉన్న గంట వైఎస్‌జగన్‌ని విమర్శించడం సమంజసం కాదన్నారు. అనకాపల్లిలో జగన్ ప్రజా సంకల్ప యాత్ర ఉంటుందని, జులై నెలలో రావోచ్చని ఈ సందర్భంగా ఒక ప్రశ్నకు సమాదానంగా చెప్పారు. అనకాపల్లి నుండి పోటీ చేస్తున్న నన్ను కార్యకర్తలు, ప్రజలు ఆశీర్వదించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి రమణఅప్పారావు, కశింకోట, అనకాపల్లి మండల పార్టీల అధ్యక్షులు గొల్లవిల్లి శ్రీనివాసరావు, గొర్లి సూరిబాబు, జిల్లా నాయకులు దంతులూరి శ్రీధర్ రాజు, తదితరులు పాల్గొన్నారు. ముందుగా, పల్లెబాట కరపత్రాన్నిఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు, సూరిశెట్టి రమణఅప్పారావు, జాజుల రమేష్, వినకోట రాజాసతీష్, ఆడారి సూరిఅప్పారావు, ఏడువాకల నారాయణరావు, పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా తులసి కళ్యాణ మండపాల ప్రారంభోత్సవం



అనకాపల్లి : కశింకోట మండలం లోని నూతనంగా పెరంటాల పాలెం గ్రామంలో 19.50 లక్షల రూపాయలు తో,'' బుచ్చయ్య పేట గ్రామంలో 33.50 లక్షల రూపాయలు తో "విశాఖ డెయిరీ వారు నిర్మించిన "రెండు తులసి కళ్యాణ మండపాలను ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ, క ృషి ఐకాన్ హాస్పిటల్ సిఈవో ఆడారి ఆనంద్ కుమార్ కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారీ తులసి రావు అనకాపల్లి నియోజకవర్గం మీద అభిమానంతో ఇప్పటికే 19 కళ్యాణ మండపాలు, గ్రామాలలో'' 5 వంతెనలు, సుమారు 400 బోర్లు నిర్మించారని అన్నారు. ఇప్పటికీ నియోజకవర్గం లో 40 కోట్ల రూపాయలు తో వివిధ అభివృద్ధి పనులను చేసారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు, జెడ్పీటీసీ మలసాల ధనమ్మ, ఆర్ఈసిఎస్ చైర్మన్ రమణారావు, ఎంపిపి పంచదార్ల లక్ష్మి, టీడీపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎస్సీ కమిషన్ పర్యటన

విజయనగరం: జాతీయ ఎస్ కమిషన్ సభ్యులు కె.రాములు ఈ నెల 25న జిల్లాలో పర్యటిస్తారనిజిల్లా కలక్టర్ డాక్టర్ జవహర్‌లాల్ తెలిపారు. ఉదయం భోగాపురం మండలంలో బస్తి అమటాం, రావివలస గ్రామాలు సందర్శిస్తారు. 11.30 గంటలకు కలక్టర్, ఎస్పీ, ఇతర అధికారులతో జెడ్పీ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహిస్తారు. అదేవిధంగా ఎస్.సి, ఎస్టీ సంఘాల నేతలతో సమావేశం వుంటుంది. 26తేదీ విజయనగరం నుంచి బయలుదేరుతారు.

### గురుకుల ప్రవేశాలకు రెండవ జాబితా రెడీ

విజయనగరం: జిల్లాలో గల ఎపి సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశాల కోసం రెండవ మెరిట్ జాబితా, స్లైడింగ్ వివరాలు ఎపిజిపిసిఇటి. ఎపిసిఎఫ్ఎస్ఎస్.ఐఎస్ వెబ్‌సైట్‌లో పొందుపర్చామని జిల్ల కో-ఆర్డినేటర్ బి.చంద్రావతి తెలిపారు. వివరాలు తెలుసుకొని ఆయా పాఠశాలల్లో ఈ నెల 26వ తేదీలోగా విదాఅ్యర్ధులు ప్రవేశాన్ని పొందాలని, ఈ మేరకు తల్లిదండ్రులను కోరారు.

## ఈనెల 28న ఎన్టీఆర్ జయంతి ఉత్సవాలు

విజయనగరం: గురజాడ కళాక్షేత్రంలో ఈనెల 28వ తేదీ సాయంత్రం ఘంటశాల స్మారక కళాపీఠం ఆధ్వర్యంలో నటరత్న ఎన్.టి.రామారావు జయంతోత్సవంనిర్వహిస్తున్నామని కళాపీఠం వ్యవస్థాపకులు ఎం.భీష్మారావు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ నటించిన చిత్రాలలో పాటలతో సంగీత విభావరి, భగవతి నృత్యకళామందిర్ బృందంచే నృత్య రూపకాలుంటాయని తెలిపారు.

## రైల్వే జోన్‌పై సంతకాల సేకరణకు అనూహ్య స్పందన




అనకాపల్లి : విశాఖపట్నం కేంద్రంగా ప్రత్యేక రైల్వే జోన్ తక్షణమే ప్రకటించాలని వైజాగ్ వాయిస్ కన్వీనర్ ఎస్ ఎస్ శివశంకర్ డిమాండ్ చేశారు అనకాపల్లి నెహ్రు చౌక్ జంక్షన్లో గురువారం 40 అడుగుల బ్యానర్పై రైల్వే జోన్ సాధనకై సంతకాల సేకరణ జరిగింది ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు సమావేశాలకు ముందుగా రైల్వే జోన్ ప్రకటించాలని కోరారు రైలు సాధనకై విశాఖ జిల్లాలో అన్ని మండలాల్లో సంతకాల సేకరణ చేపడతామని పేర్కొన్నారు వర్షాకాల సమావేశాల్లో గా రైల్వే జోన్ ప్రకటించకపోతే ఢిల్లీలో రైల్వే మంత్రి ఇంటి వద్ద నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారు అనంతరం వై.ఎస్.ఆర్ జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్ నాథ్ మాట్లాడుతూ దశాబ్దాల తరబడి రైల్వే జోన్ కోసం ఉద్యమం చేస్తున్నా కేంద్రం కనికరించడం లేదని ఆరోపించారు రైల్వేజోన్ ఉద్యమాన్ని మరింత ఉధ ృతం చేయవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు రైల్వే జోన్ ఉద్యమానికి ఆయన తన సంఘీభావం తెలిపారు పార్టీలకు అతీతంగా అనకాపల్లిలో జరిగిన రైల్వేజోన్ సాధన సంతకాల సేకరణ కార్యక్రమానికి పట్టణ వాసుల నుంచి విశేష స్పందన లభించింది ప్రజాసంఘాలు సిపిఐ సిపిఎం పార్టీలు ఈ కార్యక్రమానికి మద్దతు ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు ప్రధాన కార్యదర్శి సూరి శెట్టి రమణ అప్పారావు టిడిపి నుంచి జిల్లా తెలుగు మహిళ ప్రచార కార్యదర్శి కొణతాల రత్నకుమారి కాంగ్రెస్ పార్టీ నుంచి నియోజకవర్గ ఇంచార్జ్ ఐ ఆర్ గంగాధర్ డివి క ృష్ణ రావు కడిమిశెట్టి రాంజీ సిపిఐ నుండి భద్రం సిపిఎం నుండి బాలకృష్ణ ప్రజాసంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

### *సినీరంగ తేజం..ఎన్టీఆర్: దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఐ.వి.పి.రాజు*

విజయనగరం: సినీ రంగానికి వన్నె తెచ్చిన తెలుగుతేజం ఎన్టీ.రామారావని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రదాన కార్యదర్శి ఐ.వి.పి.రాజు అన్నారు. ఘంటశాల సంగీత సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం రాత్రి స్ధానిక గురజాడ కేంద్రగ్రంధాలయంలో జరిగిన ఎన్టీఆర్ సంగీత విభావరికి ముఖ్యఅతిధిగా ఆయన పాల్గొని ప్రసంగించారు. రాజు-పేద, లవకుశ చిత్రాలకు రాష్ట్రపతి పురస్కారాలు అందుకున్న ఆయన తోడుదొంగలు, సీతారామ కళ్యాణం, చిత్రాలకు నిర్మాతగాను వ్యవహరించారన్నారు. తెలుగు ఆత్మ గౌరవానికి ఆయన ప్రతీక అని కొనియాడారు. కార్యక్రమంలో ముందుగా గేట్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పెనుమజ్జి విజయలక్ష్మి జ్యోతి ప్రజ్వలనం చేయగా, ట్రస్ట్‌వ్యవస్థాపకులు సముద్రాల గురుప్రసాద్, ఉపాధ్యక్షులు పిన్నింటి సూర్యనారాయణ. గీతాంజలి విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎ.శ్రీనివాసరావు, వనితా క్లబ్ అధ్యక్షులు ఎం.సుభద్రాదేవి, నాలుగెస్సుల రాజు, తెలుగునాడు డెవలెప్‌మెంట్ ఫోరమ్ అధ్యక్షురాలు కె.విమలా రాణి తదితరులు పాల్గొన్నారు.

# చిత్రభాను

## అభినయానికే అందలం

మహానటి చిత్రంలో సావిత్రి పాత్రను కీర్తిసురేష్ పోషిస్తున్నదని తెలియగానే అందరూ అనుమానాలు వ్యక్తం చేశారు. సావిత్రి వంటి లెజెండరీ పాత్రకు ఆమె న్యాయం చేయగలుగుతుందా?లేదా? అని సందేహపడ్డారు. అయితే అందరి అంచనాల్ని తారుమారు చేస్తూ సావిత్రి పాత్రకు ప్రాణప్రతిష్ట చేసింది కీర్తి. రంగస్థలం సినిమాలో పల్లెటూరి రామలక్ష్మి పాత్రలో ప్రేక్షకుల్ని మంత్రముగ్ధుల్ని చేసింది సమంత. ఇలా తమ నటకౌశలానికి పదునుపెడుతూ అసాధ్యాల్ని సుసాధ్యం చేస్తూ వెండితెరపై నవ్య చరితను సృష్టిస్తున్నారు నాయికామణులు.



కథానాయిక అంటే అందాలతో కనువిందు చేస్తూ ఏవో కొన్ని సన్నివేశాల్లో కనిపించి వెళ్లిపోవడమనే మూస ధోరణికి పూర్తిగా కాలంచెల్లిపోతున్నది. నవతరం నాయికలు గ్లామర్‌డాల్ అనే ముద్రకు పరిమితం కాకుండా తమ అభినయసామర్థ్యంతో ప్రేక్షకహ ృదయాల్ని రంజింపచేస్తున్నారు. అసమాన అభినయంతో అనేక సవాళ్లతో కూడిన పాత్రల్లో అలవోకగా రాణిస్తున్నారు. అక్కినేని ఇంట కోడలిగా అడుగుపెట్టిన తర్వాత కథలు, పాత్రల ఎంపికలో ఉన్నత ప్రమాణాల్ని పాటిస్తున్నది సమంత. తనని తాను కొత్త పంథాలో ఆవిష్కరించుకునే పాత్రల్ని ఎంచుకుంటున్నది. సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన రంగస్థలం సినిమాలో పల్లెటూరి రామలక్ష్మిగా సహజమైన నటనతో ప్రేక్షకుల హ ృదయాల్ని ఫిదా చేసింది సమంత. గడుసుదనం, అమాయకత్వం, ఆరాధనాభావం మేళవించిన పల్లె పడతిగా సమంత అద్భుతాభినయం అందరి ప్రశంసలందుకుంది. తొలిసారిగా పల్లెటూరి పాత్ర పోషించే అవకాశాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకున్నది. రామలక్ష్మి పాత్ర ప్రభావం నుంచి ప్రేక్షకులు బయటకురాకముందే మహానటి చిత్రంలో పాత్రికేయురాలు మధురవాణిగా మరోసారి సినీ ప్రియుల హ ృదయాల్ని గెలుచుకుంది.

వ ృత్తికి, కుటుంబ బంధాలకు, ప్రేమకు మధ్య సంఘర్షణకు లోనయ్యే యువతిగా పరిణతితో కూడిన నటనను కనబరచింది. ముఖ్యంగా పతాక ఘట్టాల్లో ప్రేక్షకులకు కంటతడి పెట్టించింది. మధురవాణి పాత్ర కోసం తొలిసారి స్వీయగొంతుక వినిపించి శభాష్ అనిపించుకుంది. ఈ రెండు సినిమాలతో పాటు ఇటీవలే విడుదలైన తమిళ చిత్రం ఇరుంబుతిరైలో డాక్టర్ రతీదేవిగా మరో ఛాలెంజింగ్ పాత్రలో మెప్పించింది. సామాజిక ఇతివ ృత్తంతో తెరకెక్కిన ఈ చిత్రంలో సమంత పాత్రకు విమర్శకుల ప్రశంసలు దక్కుతున్నాయి. తెలుగులో అభిమన్యుడు పేరుతో ఈ సినిమా అనువాదరూపంలో విడుదలకానున్నది. వీటితో పాటు ప్రస్తుతం సమంత యూటర్న్ రీమేక్‌లో ధైర్యసాహసాలు కలిగిన పరిశోధనాత్మక జర్నలిస్ట్‌గా కనిపించబోతున్నది. అలాగే విజయ్‌సేతుపతితో నటిస్తున్న తమిళ సినిమా సూపర్‌డీలక్స్‌లో ప్రతినాయిక ఛాయలున్న పాత్రలో కనిపించబోతున్నది. ఇలా తాను ఎంచుకునే ప్రతి సినిమాలో పాత్రలపరంగా కొత్తదనం ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నది సమంత.

తెలుగులో మహిళా ప్రధాన ఇతివ ృత్తాలు, స్ఫూర్తిదాయక కథాంశాలు అనగానే తొలుత గుర్తొచ్చే కథానాయిక అనుష్క. అందంతో కాకుండా అభినయంతో అగ్రనాయికపీఠాన్ని అధిరోహించవచ్చని నిరూపిస్తూ నవతరం తారలకు స్ఫూర్తిగా నిలుస్తున్నది. చిత్రసీమలో



అడుగుపెట్టిన తొలినాళ్లలో గ్లామర్ పాత్రల్లో కనిపించిన అనుష్క అరుంధతి తర్వాత కథల ఎంపికలో విభిన్నంగా అడుగులు వేస్తున్నది. సవాలుతో కూడిన మహిళా ప్రధాన ఇతివ ృత్తాలకే అధిక ప్రాధాన్యతనిస్తున్నది. బాహుబలి రెండు భాగాలు ఆమెలోని అభినయసామర్థ్యాన్ని పతాక స్థాయిలో ఆవిష్కరించాయి. త్యాగం, ధైర్యం, రాజసం కలబోసిన దేవసేన పాత్రలో తిరుగులేని నటనతో మెప్పించింది. ఆ తర్వాత భాగమతి చిత్రంలో మరో శక్తివంతమైన పాత్రలో అలరించింది. ప్రతి సినిమాలో పాత్రల పరంగా నవ్యతను ప్రదర్శిస్తూ సాగిపోతున్నది. ప్రస్తుతం కమర్షియల్ సినిమాలకు పూర్తి దూరంగా ఉంటున్న అనుష్క మహిళల శక్తిసామర్థ్యాల్ని చాటిచెప్పే కథాంశాలు, ప్రయోగాత్మక



ఇతివ ృత్తాలకే పెద్దపీట వేస్తున్నది.

ఇక నవతరం తారమణుల్లో సాయిపల్లవి పంథా ప్రత్యేకం. అనతికాలంలోనే తారాపథంలో దూసుకెళ్లింది ఈ తమిళ సోయగం. ఫిదాలో అచ్చ తెలంగాణ అమ్మాయిగా చక్కటి అభినయాన్ని ప్రదర్శించి మెప్పించింది. ఇటీవలే విడుదలైన కణం సినిమాలో మాత ృత్వానికి దూరమై నిరంతరం సంఘర్షణకుగురయ్యే ఆధునిక మహిళగా గొప్ప నటనను ప్రదర్శించింది. కథలో ఏదో ఆకట్టుకునే అంశంలేనిదే సాయిపల్లవి సినిమా చేయదనే భావన ప్రేక్షకుల్లో



బలపడిపోయింది.

తెలుగు ప్రేక్షకుల్ని ఒక్కసారిగా సంభ్రమాశ్చర్యాలకు గురిచేసిన నాయికగా కీర్తి సురేష్ సంచలనం స ృష్టించింది. మహానటి సినిమాలో అలనాటి నటి సావిత్రి పాత్రలో అమె అసమాన అభినయానికి ప్రేక్షకులు జేజేలు పలుకుతున్నారు. కేవలం పది సినిమాల అనుభమున్న కీర్తిసురేష్ మహానటి చిత్రం ద్వారా జీవితకాల కీర్తిని సొంతం చేసుకుంది. ఇప్పటివరకు వాణిజ్య చిత్రాల్లోనే కథానాయికగా నటించిన ఆమెకు మహానటి ఎనలేని పేరుప్రఖ్యాతుల్ని తీసుకొచ్చింది. ఈ సినిమా తర్వాత ఆమెను ద ృష్టిలో పెట్టుకొని మరిన్ని ఛాలెంజింగ్ పాత్రల్ని దర్శకులు సిద్ధం చేస్తారని చెప్పడంలో ఎంతమాత్రం అతిశయోక్తిలేదు.



దక్షిణాది సినిమాలో నిత్యామీనన్ ప్రయాణం కూడా ఎంతో ఆసక్తిదాయకం. ప్రతి సినిమాలో వినూత్న పాత్రల్ని పోషిస్తూ దక్షిణాది చిత్రసీమలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకుంది ఈ మలయాళీ సొగసరి. ఇక అర్జున్‌రెడ్డితో తెలుగు చిత్రసీమలో అడుగుపెట్టిన షాలినిపాండే కూడా వచ్చిన సినిమాలు కాకుండా నచ్చిన పాత్రల్ని అంగీకరిస్తూ కెరీర్‌ను తీర్చిదిద్దుకుంటున్నది. ఇటీవలే విడుదలైన మహానటి సినిమాలో సావిత్రి చిన్ననాటి స్నేహితురాలి పాత్రలో కనిపించి మెప్పించింది. వీరి దారిలోనే నవతరం కథానాయికలు అభినయమే తమను అందలం ఎక్కిస్తుందని నమ్ముతున్నారు. పాత్రలపరంగా సవాళ్లకు సిద్ధపడితేనే ప్రేక్షకుల హ ృదయాల్లో స్థానం సంపాదించుకుంటామని విశ్వసిస్తున్నారు.



## జీవితంలో సావిత్రి చేసిన అతిపెద్ద తప్పు అదే..


### తమిళ నటుడి వివాదాస్పద వ్యాఖ్యలు



దక్షిణాది ప్రేక్షకుల అభిమాన నటి సావిత్రి జీవిత ఆధారంగా మహానటి (తమిళంలో నడిగైయార్ తిలకం) చిత్రం రూపొందిన సంగతి తెలిసిందే. సావిత్రి జీవితం దుర్భర స్థితిలోకి చేరుకోవడంపై అనేక కథనాలు ప్రచురితమవుతున్నాయి. అనేక కోణాల్లో మహానటి జీవితాన్ని ఆవిష్కరిస్తున్నారు. తాజాగా సావిత్రి భర్త జెమినీ గణేషన్‌కు అతి సన్నిహితుడు, నటుడు రాజేష్ ఇటీవల తమిళ వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. తమిళ నటుడు జెమినీ గణేషన్‌ను సావిత్రి పెళ్లి చేసుకోవడం ఆమె జీవితంలో చేసిన అతిపెద్ద తప్పు అని రాజేష్ అన్నారు. జెమినీ గణేషన్‌కు ఇదివరకే వివాహం జరిగిందనే విషయం ఆమెకు తెలుసు. అయినా ప్రేమలో పడటం దారుణం. అలాంటి వ్యక్తితో ప్రేమలో పడటం, పెళ్లి చేసుకోకుండా ఉండాల్సింది అని రాజేష్ అభిప్రాయపడ్డారు. జెమినీ గణేషన్‌ను పెళ్లి చేసుకోవడమనేది జీవితంలో సరిదిద్దుకోలేని తప్పు. అదే ఆమె జీవితం దుర్భర స్థితిలోకి నెట్టడానికి కారణమైంది. జెమినీ గణేషన్ ప్రవర్తన, జీవితం చాలా సావిత్రికి సరిపడనిది అని రాజేష్ పేర్కొన్నారు. సావిత్రి తాగుడుకు బానిస కావడం ఆమె స్వయంక ృపారాధం. ప్రముఖులెవరైనా మద్యం ఆఫర్ చేస్తే నేను తీసుకొంటాను. కానీ దానికి బానిస కాలేను. అదే విధంగా సావిత్రికి జెమినీ గణేషన్ మద్యం అలవాటు చేశాడు. ఆమె దానిని వ్యసనంగా మార్చుకొన్నారు. అదే ఆమె చేసిన పెద్ద తప్పు అని రాజేష్ వివరించారు. తెలుగు, తమిళ భాషల్లో విడుదలైన మహానటి చిత్రానికి ప్రేక్షకుల ఆదరణ లభించింది. రెండు భాషల్లోనూ విమర్శకుల ప్రశంసలు అందుకొన్నది. కానీ కొన్ని సన్నివేశాలు, పాత్రల చిత్రీకరణ వాస్తవానికి దూరంగా ఉందనే వాదన వ్యక్తమవుతున్నది. వైజయంతీ మూవీస్, స్వప్న బ్యానర్‌పై రూపొందిన ఈ చిత్రానికి నాగ అశ్విన్ దర్శకత్వం వహించారు.




## స్వచ్ఛమైన ప్రేమకథ



సాయిధరమ్‌తేజ్, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటిస్తున్న చిత్రం తేజ్. ఐ లవ్ యు ఉపశీర్షిక. కరుణాకరన్ దర్శకుడు. క్రియేటివ్ కమర్షియల్స్ పతాకంపై కె.ఎస్.రామారావు నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తయింది. జూన్ 29న సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. నిర్మాత మాట్లాడుతూ కరుణాకరన్ శైలిలో సాగే రొమాంటిక్ ఎంటర్‌టైనర్ ఇది. స్వచ్ఛమైన ప్రేమకు ప్రతిరూపంగా నిలుస్తుంది. ఇటీవల పారిస్‌లో చిత్రీకరించిన రెండు పాటలతో సినిమా షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాల్ని జరుపుతున్నాం. సాయిధరమ్‌తేజ్, అనుపమపరమేశ్వరన్ కెమిస్ట్రీ ఆకట్టుకుంటుంది అని తెలిపారు.

## ఆమె గౌనుకి నేను పెద్ద ఫ్యాన్ అంటున్న నాగ శౌర్య!



శ్రీమతి స్వప్న సమర్పణలో స్వాజిత్ మూవీస్ బ్యానర్‌పై నాగశౌర్య, బేబి షామిలి హీరో, హీరోయిన్ గా తెరకెక్కిన సినిమా 'అమ్మమ్మగారిల్లు'నూతన దర్శకుడు సుందర్ సూర్య దర్శకత్వం వహించారు. మే 25న (శుక్రవారం) సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సందర్భంగా జరిగిన అమ్మమ్మగారిల్లు ప్రీ రిలీజ్ వేడుకలో థియేట్రికల్ ట్రైలర్‌ను 'మా' అధ్యక్షుడు శివాజీరాజా ఆవిష్కరించడం జరిగింది. 'షామిలీని చిన్నప్పటి నుంచి చూస్తూనే ఉన్నాను. ఆమె నటించిన సినిమాలు చూడడం జరిగింది. ఆమె గౌనుకి నేను పెద్ద ఫ్యాన్. వైట్ గౌన్ వేసుకుని ఎగురుతూ ఉంటే చాలా ఇష్టం. అనుకోకుండా ఆమె నా సినిమాలో హీరోయిన్ అవ్వడం సంతోషంగా ఉంది. నా సినిమాలో నటించడానికి ఒప్పుకున్నందుకు షామిలీకి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను'' అన్నారు. హీరోయిన్ షామిలి మాట్లాడుతూ ... ''అమ్మమ్మగారిల్లు సినిమాలో భాగమైనందుకు సంతోషంగా ఉంది. మంచి సినిమాలో మంచి పాత్ర ఇచ్చిన డైరెక్టర్ సుందర్ సూర్య గారికి ధన్యవాదాలు. మంచి ఎనర్జితో యూనిట్ సభ్యులందరినీ మోటివేట్ చేస్తూ అందరి నుండి మంచి అవుట్ పుట్ రాబట్టుకున్నారు. నిర్మాతలు కుమార్, రాజేశ్‌గారికి, నాగశౌర్యకి ప్రేత్యేకంగా ధన్యవాదాలు. మా అమ్మమ్మగారితో మంచి అనుబంధం ఉంది. అదే వాతావరణాన్ని ఈ సినిమా షూటింగ్ సమయంలో చూడ్డం జరిగింది'' అన్నారు. డైరెక్టర్ సుందర్ సూర్య మాట్లాడుతూ... అమ్మమ్మగారిల్లు సినిమా చెయ్యడానికి అందరు చక్కటి సహకారం అందించారు. ఎంతో మంది ఎక్స్‌పీరియెన్స్ ఉన్న నటీనటులు ఈ సినిమా కోసం బాగా కష్టపడి పనిచెయ్యడం జరిగింది. కథ నచ్చడంతో బేబి షామిలి వెంటనే ఒప్పుకోవడం జరిగింది. నాగశౌర్య లేకపోతే అమ్మమ్మగారిల్లు సినిమా లేదు. ఈ సినిమా స్క్రిప్ట్ రెండేళ్ల పాటుతయారు చేశాం. హీరో నాగశౌర్యను కథ వినిపించగానే పూర్తిస్థాయి కుటుంబ కథా చిత్రం కాబట్టి ఏ మాత్రం ఆలోచించకుండా సినిమా చెయ్యడానికి ఒప్పుకున్నారు. కల్యాణ్‌మాలిక్, సాయికార్తీక్ సంగీతం సినిమాకు పెద్ద హైలెట్ కాబోతోంది.



# ప్రధాని మోదీకి విరాట్ ఛాలెంజ్



దిల్లీ: భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లీ... ప్రధాని నరేంద్ర మోదీకి ఫిట్‌నెస్ ఛాలెంజ్ విసిరాడు. ఈ సవాలును మోదీ కూడా స్వీకరించారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన వీడియోను పంచుకుంటానని చెప్పారు. రెండు రోజుల క్రితం కేంద్రమంత్రి రాజ్యవర్థన్ సింగ్ రాథోడ్ హమ్ ఫిట్‌తో ఇండియా ఫిట్ అనే ఛాలెంజ్‌లో ఆయన స్వయంగా పుషప్స్ చేస్తున్న వీడియోను ట్విటర్‌లో పోస్టు చేశారు.

విరాట్ కోహ్లీ, సైనా నెహ్వాల్, హృతిక్ రోషన్ ఈ ఫిట్‌నెస్ సవాలును స్వీకరించారు. ఈ నేపథ్యంలో సైనా, హృతిక్ రోషన్ ఇప్పటికే ఈ ఛాలెంజ్‌ను స్వీకరించి మరికొందరికి ఈ సవాలును విసిరారు. తాజాగా కోహ్లీ కూడా రాథోడ్ సవాలును స్వీకరించాడు. ఫిట్‌గా ఉండేందుకు చేస్తున్న కసరత్తులకు సంబంధించిన వీడియోను పోస్టు చేసిన కోహ్లీ తన భార్య అనుష్క శర్మ, ప్రధాని నరేంద్ర మోదీ, క్రికెటర్ మహేంద్ర సింగ్‌ధోనీ ఈ సవాలును స్వీకరించాల్సిందిగా కోరాడు. కోహ్లీ సవాలుకు ప్రధాని మోదీ స్పందించారు. నీ సవాలును స్వీకరిస్తున్నాను. త్వరలోనే నా ఫిట్‌నెస్ ఛాలెంజ్ వీడియోను పంచుకుంటాను అని మోదీ ట్విటర్‌లో పేర్కొన్నారు.

భారతీయులంతా ఫిట్‌గా ఉండాలనే ఉద్దేశ్యంతో రాథోడ్ హమ్ ఫిట్‌తో ఇండియా ఫిట్ పేరిట ఈ ఛాలెంజ్‌ను మొదలుపెట్టారు. నెటిజన్లు కూడా తమ మిత్రులకు సవాలు విసరాలని సూచించారు.

### రష్యా క్షిపణే..

# 298 మంది ప్రాణాలు తీసింది!



న్యూఢిల్లీ: 2014లో ఉక్రెయిన్‌లోని తూర్పు ప్రాంతంలో మలేషియన్ ఎయిర్‌లైన్స్‌కు బోయింగ్ 777ను కూల్చేయడానికి రష్యా దళాలకు చెందిన క్షిపణిని ఉపయోగించినట్లు అంతర్జాతీయ దర్యాప్తులో తేలింది. ఈ క్షిపణి రష్యా సైన్యానికి చెందినది అని దర్యాప్తు బృందం తేల్చింది. ఈ ఘటనపై నెదర్లాండ్స్‌కు చెందిన ఒక బృందం దర్యాప్తు చేసింది. రష్యాలోని కుర్స్క్ పట్టణంలోని రష్యాకు చెందిన 53వ పటాలం నుంచి విమానం కూల్చడానికి వినియోగించిన బక్ క్షిపణి వచ్చిందని వీరు ధ్రువీకరించారు.

ఆమ్‌స్టర్‌డామ్ నుంచి కౌలాలంపూర్ వెళుతున్న ఈ విమానాన్ని పేల్చేసిన ఘటనలో మొత్తం 298 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విమానాన్ని కూల్చా డానికి వచ్చిన క్షిపణినిని తాము సమకూర్చలేదని రష్యా అప్పట్లో ఖండించింది. కానీ గురువారం డచ్ అధికారి విల్‌బర్ట్ పలస్సన్ నేతృత్వంలోని సంయుక్త దర్యాప్తు బృందం (జేఐటీ) వాదన మాత్రం దీనికి భిన్నంగా ఉంది. రష్యా దళాలు ఉన్న ప్రదేశం నుంచి క్షిపణి బయల్దేరినట్లు వీరు చెబుతున్నారు. ఈ బృందం నివేదికపై రష్యా మండిపడింది. రష్యా ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ మాట్లాడుతూ ఈ నివేదికను తాము ఎట్టి పరిస్థితుల్లో ఆమోదించమన్నారు. రష్యాకు వ్యతిరేకంగా ఒక్క సాక్ష్యం కూడా వారు చూపలేదని చెప్పారు.

# ప్రజల మనోభావాలతో ఆటలాడుకోవద్దు

## మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు




విజయనగరం : ప్రజల మనోభావాలతో ఆటలాడుకోవద్దని, నాటకాలాడితే సహించేది లేదని కేంద్ర మాజీ మంత్రి, విజయనగరం పార్లమెంటు సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు విపక్ష నాయకులను హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ మినీమహానాడు కార్యక్రమాన్ని గురువారం స్థానిక ఆనందగజపతిరాజు ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ తెలుగువారిపై ఎన్ని కుట్రలు చేసినా భయపడే ప్రసక్తే లేదని, రాష్ట్ర హక్కుల సాధనకోసం తెదేపా చేపట్టిన పోరాటంలో అంతిమ విజయం తమదేనన్నారు. వైకాపా పార్లమెంటు సభ్యులు రాజీనామా డ్రామాలుడుతున్నారని విమర్శించారు. వైకాపా నాయకులు నాటకాలాడుతూ ప్రజలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ధర్మపోరాట దీక్ష చేసిన స్థలాన్ని శుద్ధి చేస్తామని బయలుదేరిన పెద్దమనుషులు ముందు వారి బుర్రలను శుద్ధి చేసుకుంటే బాగుంటుందని ఎద్దేవా చేశారు. తిరుపతి వెంకన్నను రాజకీయాల్లోకి లాగడం దారుణమన్నారు. రాష్ట్ర విభజన సమయంలో పదవులు పట్టుకుని వేలాడిన నేతలు ఇప్పుడు విభజన హామీలపై పోరాటం చేస్తున్నామని అనడం దారుణమన్నారు. ప్రధాని మోడీ తెలుగు ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అరగంటైనా ముఖ్యమంత్రి అయిపోవాలని ఆరాటపడిన జిల్లాకు చెందిన పెద్దమనిషి ఇప్పుడు మళ్లీ రాయలసీమ పేరుతో చిచ్చుపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై ఈర్ష్యభావంతో కేంద్రం వ్యవహరించడం దుర్మార్గమన్నారు. సదరు వ్యక్తి పాదయాత్ర చేస్తూ సీనియర్ దొంగైన తన తండ్రి పాలనను తిరిగి తీసుకువస్తానని ప్రకటనలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజారాజధాని నిర్మించడానికి రైతులు స్వచ్ఛందంగా భూములిస్తుంటే, అన్ని ఎకరాలు అవసరమా అంటూ ప్రశ్నించడం వారి అవివేకానికి, స్వార్థపూరిత ఆలోచనలకు నిదర్శనమన్నారు. దేశంలోనే ప్రశాంతమైన విజయనగరంలో కర్ఫ్యూ పెట్టించి డిసిసిబిలో కీలకపత్రాలను తగలబెట్టిన వ్యక్తులు ఇప్పుడు నీతివాఖ్యాలు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అలాంటివారి చేతికి ప్రజలు మళ్లీ అధికారం ఇస్తారనే నమ్మకం తనకు లేదన్నారు. ప్రత్యేక హెూదా సాధనకోసం రాజీనామా చేసిన వైకాపా పార్లమెంటు సభ్యులు ఢిల్లీలో వారి నివాసాలను ఎందుకు ఖాళీ చేయడం లేదని ప్రశ్నించారు. జిల్లా మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు మాట్లాడుతూ పండుగ వాతావరణంలో మహానాడును నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించారు. వీరి కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ సందర్భంగా మహానాడులో పలు తీర్మానాలను ఆమోదించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, ఎమ్మెల్యేలు పతివాడ నారాయణస్వామినాయుడు, కోళ్ల లలితకుమారి, మీసాల గీత, కె.ఎ.నాయుడు, బొబ్బిలి చిరంజీవులు, మృణాళిని, శాసనమండలి సభ్యులు శత్రుచర్ల విజయరామరాజు, ద్వారపూడి జగదీష్, సంధ్యారాణి, గాదె శ్రీనువాసులనాయుడు, పార్టీనాయకులు మహంతి చిన్నంనాయుడు, ఐవిపి రాజు, శోభా హైమావతి, బొద్దల నర్సింగరావు, కర్రోతు నర్సింగరావు, తూముల భాస్కరరావు, తిరుమూర్తుల రాజు, గద్దె బాబూరావు, గుల్లిపల్లి గణేష్, కొండపల్లి కొండబాబు, సువ్వాడ రవిశేఖర్, కంది చంద్రశేఖర్, మన్యాల కృష్ణ, సర్పంచ్‌లు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల విషయంలో రాజకీయ జోక్యం సహించం

### హోంశాఖ మంత్రి చినరాజప్ప

తిరుమల: తిరుమల విషయంలో రాజకీయ జోక్యం సహించబోమని, తప్పు జరిగితే ఊపేక్షించేది లేదని ఏపీ హోంశాఖ మంత్రి చినరాజప్ప హెచ్చరించారు. తిరుపతిలో నూతనంగా నిర్మించిన నగర పశ్చిమ పోలీస్ స్టేషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తితిదేపై మాజీ ప్రధాన అర్చకుడు రమణదీక్షితులు చేస్తోన్న ఆరోపణలు గమనిస్తుంటే వాటి వెనుక కుట్ర రాజకీయాలు ఉన్నట్టు స్పష్టమవుతోందన్నారు. రాష్ట్రంలో నేరాలను పూర్తిస్థాయిలో అదుపు చేసేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అన్ని పోలీస్ స్టేషన్లలో పూర్తి స్థాయి మౌలికవసతులు కల్పించడంపైనే తొలుత దృష్టి సారించినట్లు తెలిపారు. అంతరాష్ట్ర దొంగల ముఠాల ఆటకట్టించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేశామన్నారు. అనుమానితులు కనబడితే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. త్వరలో తిరుపతి అర్బన్ ఎస్పీ కార్యాలయం నిర్మిస్తామని తెలిపారు.

# టీడీపీ పేరు మారిపోయింది

## వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి



హైదరాబాద్ : తన స్వార్థం కోసం ఎన్నో తప్పటడుగులు వేస్తున్న ఏపీ సీఎం చంద్రబాబు.. నాడు టీడీపీని స్థాపించిన దివంగత నేత ఎన్టీఆర్‌ను మోసం చేయ డానికి కాంగ్రెస్‌తో కుమ్మక్క య్యారని వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి వ్యాఖ్యానిం చారు. కాంగ్రెస్‌తో చంద్రబాబుకు లోపాయికారి ఒప్పందాలు న్నాయని, అందుకే టీడీపీ పేరు ఇప్పటినుంచి పిల్ల కాంగ్రెస్ అని ఆమె అన్నారు. పిల్ల కాంగ్రెస్, పిల్ల బీజేపీ, పిల్ల కమ్యూనిస్ట్ అన్నీ చంద్రబాబేనని చెప్పారు. బెంగళూరులో కర్ణాటక సీఎం కుమారస్వామి ప్రమాణ స్వీకారం సందర్భంగా కాంగ్రెస్‌తో ఎలా కలిశారో అందరూ చూశారన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు రాహుల్ గాంధీని అభినందించిన తీరు చూస్తేనే పిల్ల కాంగ్రెస్ ఎవరో అర్థమైందంటూ ఎద్దేవా చేశారు.

గతంలో సోనియా గాంధీని ఇటలీ దెయ్యం అని స్వయంగా వ్యాఖ్యానిం చిన చంద్రబాబు.. నేడు తన రాజకీయ స్వార్థం కోసం కాంగ్రెస్ వైపు చూస్తున్నారని విమర్శించారు. టీడీపీనే పిల్ల కాంగ్రెస్ అని బెంగళూరులో కార్యక్రమం సందర్భంగా స్పష్టమైంద న్నారు.

నాలుగేళ్లు బీజేపీతో అంటకాగి ప్రజల వ్యతిరేఖతతో చంద్రబాబు కూటమి నుంచి బయటకొచ్చారని పేర్కొన్నారు.

ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ఇప్పుడు కాంగ్రెస్‌తో కలవడానికి ఏపీ సీఎం యత్నిస్తున్నారని, ఇన్ని అబద్ధాలు చెప్పే ముఖ్యమంత్రిని దేశంలో ఎక్కడా చూడలేదన్నారు లక్ష్మీ పార్వతి.

# కేంద్రంలో రాబోయేది భాజపాయేతర ప్రభుత్వమే

### వామపక్షాలతోనే బాబు భేటీ తప్ప..

### జాతీయగీతం వస్తుంటే సభ నుంచి వెళ్లిపోవడం యడ్యూరప్ప సంస్కృతా!?

### ఏపీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు



అమరావతి: కేంద్రంలో రాబోయేది భాజపాయేతర ప్రభుత్వమేనని ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. బెంగళూరులో జరిగిన ప్రాంతీయ పార్టీలు, వామపక్షాల భేటీయే ఇందుకు నాంది పలికిందని పేర్కొన్నారు. బెంగళూరులో కుమారస్వామి ప్రమాణానికి జగన్మోహన్ రెడ్డి ఎందుకు వెళ్లలేదని ఆయన ప్రశ్నించారు. కర్ణాటకలో భాజపాతో పనిచేసినందున ముఖం చెల్లదు కాబట్టే జగన్ ఆ కార్యక్రమానికి వెళ్లలేదని ఆరోపించారు.

జాతీయ రాజకీయాల్లో చంద్రబాబుకు ఉన్న ఇమేజి దేశంలో అందరికీ తెలిసిందేనని యనమల అన్నారు. కాళ్లు పట్టుకునే రాజకీయాల్లో జగన్‌ది అందెవేసిన చేయి అని.. కేసుల మాఫీ కోసం కేంద్రంలో పెద్దల కాళ్లు పట్టుకోవడం ఆయన సంస్కృతని ధ్వజమెత్తారు. బెంగళూరులో ప్రాంతీయ పార్టీలు, వామపక్షాల నేతలతో మాత్రమే చంద్రబాబు భేటి అయ్యారని.. కాంగ్రెస్‌తో కాదన్న సంగతి వైకాపా, భాజపా నేతలు గ్రహించాలని హితవు పలికారు. విభజనతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై వారితో చర్చించినట్లు చెప్పారు.

జేడీ(ఎస్) ఆహ్వానం మేరకే చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి వెళ్లారు తప్ప.. కాంగ్రెస్ పిలిచిందుకు కాదన్న విషయం గ్రహించాలని యనమల స్పష్టం చేశారు. వేదికపై ఎవరైనా ఎదురైనప్పుడు అభినందించుకోవడం భారతీయ సంస్కారమని..., దానిని కూడా తప్పు పట్టడం భాజపా-వైకాపాల విష సంస్కృతి అని దుయ్యబట్టారు. జాతీయగీతం వస్తుంటే సభ నుంచి వెళ్లిపోవడం యడ్యూరప్ప సంస్కృతి అని మండిపడ్డారు. చంద్రబాబుకున్న ఘన చరిత చూసే బెంగళూరులో అన్ని పార్టీలు గౌరవించాయని..., భాజపా తప్ప ఎవరూ జగన్మోహన్‌రెడ్డిని, అతని పార్టీని కలుపుకోరని ఆక్షేపించారు. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వ ఏర్పాటులో ప్రధాన భూమిక చంద్రబాబుదేనని.. దేవెగౌడ, ఐ.కె.గుజ్రాల్ ప్రధాని కావడంలో కీలకపాత్ర పోషించారని యనమల గుర్తు చేశారు. దేవెగౌడతో సాన్నిహిత్యం, కుమార స్వామి ఆహ్వానం మేరకే బెంగళూరు వెళ్లారని... అందుకే ప్రమాణ స్వీకారంలో భాగం పంచుకున్నామని వెల్లడించారు. ప్రాంతీయ పార్టీలు, వామ పక్షాల నేతలతో తన ఛాంబర్లో చంద్రబాబు చర్చలు జరిపారన్నారు.






# అభివృద్ధి పనులకు మంత్రి గంటా నిధులు మంజూరు

## 7.5 కోట్లు కేటాయింపుతో అభివృద్ధి నిధులు



సింహాచలంః 72వ వార్డు పరిధి సింహాచలంలో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం విజయవాడ గేట్వే హోటల్‌లో జరిగిన కార్యక్రమములో మున్సిపల్ మరియు పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పి నారాయణ మరియు మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి గంటా శ్రీనివసరావు సింహాచలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకి 7.5 కోట్లు కేటాయించారని వారు తెలిపారు.

ఈ అభివృద్ధి పనులు వలన సింహచలం గ్రామ రూపురేఖలు మారిపోతాయని ఎన్నాళ్లనుంచో ఎదురుచూస్తున్న పుష్కరిణి రోడ్, విజినిగిరిపాలెం రోడ్డులు వెడల్పుతో సింహాచలం మరింత అభివృద్ధి చెందుతుందని శ్మశాన వాటికలో లందగరువులో సీసీ రోడ్లతో ఇబ్బందులు తొలగుతాయని గోశాల రైతుబజార్ వలన గొపాలపట్నం వరకు రైతుబజారుకీ వెళ్లే ఇక్కట్లు తప్పుతాయని పూలతోట అభివృద్ధి చెయ్యటం వలన వూరు మధ్యన పచ్చదనం తో ఎంతో కడురమ్యంగా ఉంటుందని టిడిపి విశాఖ అర్బన్ ఉపాధ్యక్షుడు పాశర్ల ప్రసాద్ గారు తెలిపారు వీరి వెంట టిడిపి 72 వార్డు అధ్యక్షుడు పి వి నరసింహం, జివిఎంసి కమిషనర్, వుడా వి సి ప్రిన్సిపాల్ సెక్రటరీ ఆఫ్ ఎంఏ మరియు యూడి తదితరులు పాల్గొన్నారు.








Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# ఫిషింగ్ హార్బర్ పరిశీలన



యానాం : సావిత్రినగర్‌లో రూ. 20 కోట్ల వ్యయంతో నిర్మాణమైన ఫిషింగ్ హార్బర్‌ను కేంద్ర మత్స్యశాఖ జాయింట్ కమీషనర్ ఎల్. శ్రీధర్ పరిశీలించారు. గురువారం ఉదయం ఢిల్లీ నుంచి నేరుగా యానాం వచ్చిన ఆయన సంబంధిత అధికారులతో సావిత్రినగర్‌లో ఫిషింగ్ హార్బర్ పనులను పరిశీలించారు. కేంద్ర నిధులు సుమారు రూ. 15 కోట్లు నిధులు విడుదల చేయవలసి ఉందని వాటిని తక్షణం విడుదల చేయాలని పుదుచ్చేరి మత్స్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు విజ్ఞప్తిమేరకు ఈయన వచ్చి పరిశీలించారు. స్థానిక విఐపి అతిధిగృహంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని దుశ్శాలవతో సత్కరించారు. ఈ సందర్భంగా ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనుల వివరాలను ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాపనులశాఖ ఇఇ. రాందాసు, ఎఇ వెంకన్న బాబు, పీతానభాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

# హత్యాప్రయత్నం కేసులో ప్రధాన నిందితులు అరెస్టు



పెద్దాపురం : మునిసిపల్ చైర్మన్ రాజా సూరిబాబుపై జరిగిన హత్యా ప్రయత్నం కేసులో ముగురు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు డిఎస్‌పి సిహెచ్ రామారావు తెలిపారు. గురు వారం సాయంత్రం 5 గంటలకు విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ పెద్దాపురం పట్టణం లో జరిగిన ఒక భూవివాదంలో చైర్మన్ సూరి బాబురాజు కలుగుచేసుకొని స్థలం స్వంతదారు లకు, కోర్టు ఆదేశాలప్రకారం సహాయం చేయడం జరిగింది.

అంతకుముందు ఆ స్థలాన్ని తప్పుడు డాక్యు మెంట్లుతో ఆక్రమించిన ప్రధాన నిందితుడు రొంగలి సత్తిబాబుకు దక్కకుండా చైర్మన్ అడ్డుపడ్డాన్న కక్షతో సుమారు కోటి రూపాయలు నష్టపోయాన్న ద్వేషంతో కొంత మంది సహాయంతో చైర్మన్ రాజా సూరిబాబుని హత్య చేయడానికి కుట్ర పన్నినట్లు అంగీకరిం చినట్లు డిఎస్‌పి రామారావు తెలిపారు. ఈ కుట్ర సందర్భంగా రొంగలిసత్తిబాబు, అతని భార్య దుర్గ, సింగం సురేష్‌కుమార్‌లను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ నేర పరిశోధనలో సిఐ వైఆర్‌కె శ్రీనివాస్, ఎస్ఐ కృష్ణభగవాన్, ఎస్ఐ రంగపేట, ఎస్ఐ సామర్లకోట సిబ్బంది చేసిన కృషిని డిఎస్‌పి అభినందించారు.

# 3వ రోజు కొనసాగిన తపాలా ఉద్యోగుల సమ్మె

అమలాపురం: గ్రామీణ తపాలా ఉద్యోగుల జీత భత్యాలు క్రమబద్ధీకరించడానికి నియమించిన కమలేష్ చంద్ర కమిటీ రిపోర్టులోని సానుకూల అంశాలను అమలుచేయాలని కోరుతూ తపాలాశాఖలోని అన్ని కార్మిక సంఘాలు ఉమ్మడి కార్యాచరణ సమితి(జెఎసి) గురువారం 3వ రోజు కొనసాగింది. అధిక సంఖ్యలో గ్రామీణ తపాలా ఉద్యోగులు పాల్గొని ధర్నా నిర్వహించారు.

కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ సమ్మె శిబిరాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా జనరల్ సెక్రటరీ శెట్టిబత్తు రాజబాబు సందర్శించి తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాలా శాఖలో క్రిందిస్థాయి ఉద్యోగులు గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న తపాలా ఉద్యోగులు జీతభత్యాలకు నియమించిన కమలేష్‌చంద్ర కమిటీలోని సానుకూల సిఫార్సులను తక్షణమే అమలు చేయాని ఆయన డిమాండ్ చేశారు. అలాగే గ్రామీణ తపాలా ఉద్యోగులకు తగిన వేతనాలు చెల్లించాలని,జిడిఎస్ ఉద్యోగులను రెగ్యులర్ చేసి డిపార్టుమెంటు ఉద్యోగులుగా గుర్తించి వారికి తగిన కనీస సదుపాయాలు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జెఎసి ఛైర్మన్ ఎ వెంకటరాజు ,కె మధుసూధన్ రావుతోపాటు అధిక సంఖ్యలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక హెూదాకోసం 26న సామూహిక దీక్ష

తాళ్లరేవు: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా ఇవ్వాలని కోరుతూ ఈనెల 26న విభజన హామీల సాధన కమిటీ ఆధ్వర్యంలో ఒక్కరోజు సామూహిక దీక్ష చేపడుతున్నట్లు సాదన కమిటీ కన్వీనర్ టేకుమూడిఈశ్వరరావు తెలిపారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో అత్తిలిబాబూరావు అధ్యక్షతన కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాన మాట్లాడుతూ ప్రత్యేక హెూదా ఉద్యమాన్ని గ్రామీణస్థాయికి తీసుకొని వెళ్ళి హెూదాను సాధించేందుకు నిరంతర కార్యక్రమాలు చేసేవిధంగా అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యులను చేయాలని కోరారు. కమిటీ సభ్యుల సూచనలు, సలహాల మేరకు ఒక్కరోజు సామూహిక దీక్షలు చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎసఆరసిపి, సిపిఎం, కాంగ్రెసఏ, జనసేన పార్టీనాయకులు, పలు సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న బాలలకు గ్రుడ్లు, పాలు పంపిణీ




భీమునిపట్నం : తగరపువలసలో మార్షల్ ఆర్ట్స్ ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న బాలలకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు చిట్టిరెడ్డి,ప్రదీప్ లు గ్రుడ్లు, పాలు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా వీ కేర్ వెల్ఫేర్ సొసైటీ ఇన్ ఛార్జ్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సేవాగుణం చిన్ననాటి నుండి అలవరచుకుంటే భావితరాలలో మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారుఆయన బాలలకు చిన్ననాటి నుంచి సేవాగుణం అలవాటు చేయాలని అన్నారు. సమాజంలో పేదవారికి సహాయం చేయడం అనేది వారికి చెప్పాలని అన్నారు. నేటి రోజుల్లో మహిళలకు రక్షణ కరువయ్యిందని ఈ మార్షల్ ఆర్ట్స్ శిక్షణ వలన బాలలు తమను తాము రక్షించుకోవచ్చని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో మార్షల్ ఆర్ట్స్ శిక్షకులు పరదేశి, హరిగౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## జి.వి.ఎం.సి. మరియు వుడా నిధులతో అభివృద్ధి పనులపై సమీక్ష

భీమునిపట్నం: గంటా శ్రీనివాసరావు మంత్రివర్యులు నారాయణ తో కలిసి విజయవాడలో భీమిలి నియోజకవర్గంలో జి.వి.ఎం.సి మరియు వుడా నిధులతో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థ, హౌసింగ్ మరియు ఇతర అభివృద్ధి పనులుపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ ఇన్చార్జి విజయ్ బాబు, నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులు అధికారులు వుడా వి.సి బసంత్ కుమార్ , జీ.వి.ఎం.సి కమిషనర్ హరినారాయణన్ అన్ని శాఖల అధికారులు భీమిలి తగరపువలస డివిజన్ టి.డి.పి. అద్యక్షులు గంటా. నూకరాజు, కొప్పల రమేష్,టి.డి.పి. నాయుకులు, మణిశంకర్ నాయుడు, యరబాల.అనీల్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## ఎపిఆర్ జెసి లో స్టేట్ 2వ ర్యాంక్ సాధించిన చిట్నీడి సత్య



అన్నవరం/కాకినాడ: ఏపి రెసిడెన్షియల్ జూనియర్ కళా శాలలో ప్రవేశానికి నిర్వహిం చిన ప్రవేశ పరీక్షలలో కాకినాడ గంగరాజునగర్ ఆదిత్య స్కూల్ విద్యార్థి చిట్నీడి.సత్య స్టేట్ రెండవ ర్యాంక్ సాధించాడు. అలాగే పదవ తరగతిలో 10/10 సాధించి, పాలిటెక్నిక్ లో స్టేట్ 80 వ ర్యాంక్ సాధించారు. ఏపిఆర్ జెసిలో స్టేట్ రెండవ ర్యాంక్ రావడంతో తల్లి దండ్రు లు చిట్నీడి. వీరభద్రకుమార్, సూర్య కాంత మణీ ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. న్యూస్99 ప్రతినిధి చిట్నీడి. సత్యను ప్రశ్నించగా అందుకు సత్య ఐఐటి సాధించడమే తన లక్ష్యము అని తెలిపాడు. సత్యను అమ్మమ్మ, తాతయ్య మరియు బంధువులు, స్నేహితులు అభినందించారు.

# రైస్‌మిల్లు కార్మికుల చర్చలు విఫలం




యానాం : వివిధ రైస్ మిల్లుల్లో పనిచేస్తున్న కార్మికులకు యాజమాన్యానికి మద్య జరిగిన చర్చలు విఫలమయ్యాయి. గురువారం ఉద యం స్థానిక పరిపాలనాధికారి కార్యాలయంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు అధ్యక్షతన రైస్ మిల్లుల యాజమాన్యం, కార్మికుల మధ్య సుమారు గంటపాటు చర్చలు జరిపారు. ఇప్పటికీ మూడు ధఫాలు లేబర్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో చర్చలు జరిగిన విఫలమయ్యాయి. రెండు సంవత్సరాలకు ఒకసారి వేతన ఒప్పందం జరగవలసి ఉంది. రైస్ యాజమాన్యం ఆర్ధిక పరిస్థితి బాగోలేదంటూ కార్మికులు కోరిన 70 శాతం పెంచడానికి నిరాకరించడంతో విఫలమవుతున్నాయి. చర్చలు ఫలప్రదం కాకపోతే పనులను నిలిపివేస్తామని కార్మికులు యాజమాన్యానికి స్పష్టంచేశారు. ఈ చర్చలలో యాజమాన్యం సమస్యలను పరిపాల నాధికారి దృష్టికి తీసుకొచ్చారు.

దీంతో కార్మికులతో చర్చించి సమస్యను పరిష్కరించారు. అయితే నాలుగు రోజుల గడువు కావలని కోరడంతో ఈనెల 28 కి వాయిదావేశారు.

ఈ కార్యక్రమంలో లేబర్ ఇన్‌స్పెక్టర్ మహేంద్ర వర్మ, గాయత్రి రైస్‌మిల్లు ఎండి దుర్గయ్య, సుముకా రైస్‌మిల్లు ఎండి కంచెర్ల చిన్నబ్బాయి, యానాం రైస్‌మిల్లు వర్క్స్ యూనియన్ నాయకులు కె. రవిబాబు, అనుసూరి సత్యనారా యణ, టి.శ్రీనివాసు, ఎం. శ్రీను, ఎ. సత్తిబాబు, కె. నాగేశ్వరరావు, కార్మి కులు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి ధరఖాస్తులు ఆహ్వానం

భీమునిపట్నం: భీమిలిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2018-2019 విద్యాసంవత్సరంలో ప్రథమ సంవత్సరం డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి మీసేవ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తునట్లు భీమునిపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానా చార్యులు డాక్టర్ టి.గ్లోరీదయకుమారి చెప్పారు. బిఏ, బికాం, బీఎస్.సి ప్రధమ సంవత్సరం కోర్సుల్లో చేరవచ్చని చెప్పారు. ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 25లోగా దరఖాస్తులను ఇవ్వాలని తెలిపారు.కాగా కళాశాలలో జేకేసీ, ఎన్ఎస్ఎస్, వ్యాయామశాల, గ్రంథాలయం, అన్ని రకాల ప్రయోగశాలాలు, ఎస్.సి, బీసీ, ఎస్.టి విద్యార్థులకు మూడు నెలలకోసారి ఉపకార వేతనాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా దూరప్రాంత ఎస్.సి,బీసీ విద్యార్థినీ, విద్యార్థుల కోసం వసతిగృహాలు ఉన్నాయని తెలిపారు. డిగ్రీ కోర్సులు బి.ఎ (చరిత్ర, అర్థశాస్త్రం, రాజనీతి శాస్త్రం), బి.ఎస్‌సీ (గణితం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం), (వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం, రసాయనశాస్త్రం), బికాం కోర్సులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. బి.ఎస్.సి, బి.ఎ.లకు ఫీజు రూ. 1,250(బి.సి), రూ.1,750(ఒసి), బి.కాం ఫీజు రూ.2,350(బిసి), రూ.2,850(ఒసి)లకు చెల్లించా లనీ చెప్పారు. అంతేకాకుండా బయోమెట్రిక్ ద్వారా హాజరు వేయనున్నట్లు తెలిపారు. ఔత్సాహికులైన విద్యార్థులు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. ఎపిసిసిఇ.జిఒవి.ఇన్ వెబ్ సైట్ లో, మీ సేవ కెంద్రాల ద్వారా ధరఖాస్తులు పంపవచ్చనీ తెలిపారు.

# వీడిన బ్యాంకు పేట మహిళ హత్య



కాకినాడ: కాకినాడ బ్యాంకుపేటలో ఈనెల 17న జరిగిన మహిళ హత్యకేసు మిస్టరీని కాకినాడ 3వ పట్టణ పోలీసులు చేధించారు. గురువారం స్థానిక 3వ పట్టణ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డిఎస్పీ రవివర్మ వివరాలు వెల్లడించారు. బ్యాంకుపేటలో నివాసం ఉంటున్న కట్టా వెంకటేశ్వరరావు(60), అతని భార్య పెంకే విజయలక్ష్మి అలియాస్ జయమ్మను ఈనెల 16 అర్ధరాత్రి వెంకటేశ్వరరావు రోకలి బండతో తలపై బలంగా కొట్టగా ఆమె అక్కడికక్కడ మరణించిం దిరన్నారు. ఆమె ప్రవర్తనపై అనుమానం, ఆస్థి విషయంలో ఇరువురికీ ఘర్షణ రావడంతో పెంకే విజయలక్ష్మి ఆమె భర్త కట్టా వెంకటేశ్వరరావును కొట్టగా కోపొద్రేకుడై తన భార్యను రోకలితో తలపై మోదగా ఆమె అక్కడికక్కడ మరణిం చడం జరిగిందన్నారు.

బుధవారం రాత్రి సుమారు 8.30 నిమిషములకు సంతచెర్వు వెనుక బొగ్గుల మార్కెట్‌లో ముద్దాయి వెంకటేశ్వర రావును అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కేసును చేధించిన సిఐ దుర్గారావును, సిబ్బందిని డిఎస్పీ రవివర్మ అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రైం డిఎస్పీ పల్లపురాజు,ఒన్‌టౌన్ సిఐ సన్యాసిరావు,రూరల్ సిఐ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ మండలాలలో ఓడిఎఫ్ పనులను వేగవంతం చేయాలి: ప్రవీణ్‌కుమార్





విశాఖపట్నం : జిల్లాలో గల ఏజెన్సీ ప్రాంత మండలాలలో ఒడిఎఫ్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మండల అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం ఆయన వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఒడిఎఫ్ మరియు ఎన్ఆర్ ఇ జిఎస్ పనుల తీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒడిఎప్ పూర్తైన గ్రామాలకు సంబంధించిన వివరాలతో కూడిన నివేదికను వారంలోపల సమర్పించాలన్నారు. ఒడిఎఫ్ డిక్లేర్ చేస్తున్నట్లు నివేదికను పంపాలన్నారు. ఉపాదిహామి పనులకు సంబందించి ఏ రోజుకారోజు నినవేదికలను పంపాలన్నారు. నిర్దేశించిన లక్ష్యలమేరకు అన్ని మండలాల్లోను ఉపాధిహామీ పనులను వేగవంతం చేయాలన్నారు.

**నవనిర్మాణ దీక్షకు ముందుస్తు ప్రణాళికను సిద్ధం చేయండి**

జూన్ 2 నుండి 8వ తేదీ వరకు నవనిర్మాణ దీక్ష కార్యక్రమం ఉన్నదని అన్ని మండలాల్లోను గత సంవత్సరం చేసిన విధంగానే నిర్వహించాలన్నారు. దానికి సంబంధించి ప్రత్యే కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. సాధికార మిత్రలను ఈ కార్యక్రమంలో భాగస్వాములు చేయాలని గ్రామలనుండి ఎంతమంది హాజరయ్యారనే వివరాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. మండల కేంద్రాలలో టివిల ద్వారా ముఖ్యమంత్రి ప్రసంగాలను విక్షించేవిధంగా సిద్ధం చేయాలన్నారు. త్వరలో నవనిర్మాణదీక్షకు సంబందించిన గైడ్ లైన్స్ వచ్చిన తరువాత పూర్తి విరవాలను తెలియజేయడం జరుగుతుందన్నారు.

**ఆదరణ పథకానికి సంబంధించి లబ్ధిదారులను గుర్తించండి**

వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన లబ్ధిదారులను గుర్తించి వారికి ఆధరణ పథకాన్ని అమలు చేయడానికి అన్ని మండల ఎంపిడిఒలు ఆయా మండలాలలో అర్హులైన వారికి గుర్తించి వారిని ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకొనేవిధంగా అవగాహన కలిగించాలన్నారు. అందుకు గ్రామ సభల ద్వారా వారికి పూర్తి వివరాలను తెలియచేయాలన్నారు. జిల్లాలో నిర్ధేశించిన లక్ష్యం మేరకు చాలా తక్కువ సాధించారన్నారు. కావున లబ్ధిదారులను ఎక్కువ మందిని చేర్చేవిధంగా కృషిచేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆధరణ పథకానికి సంబంధించి బ్రోచర్, బేనర్‌ను విడుదలచేశారు. ఈ కార్యక్రమంలో ఇడి బిసి కార్పొరేషన్ గీతాదేవి పాల్గొన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్సులో పాడేరు సబ్‌కలెక్టర్ డికె బాలాజి, ఆర్ డబ్ల్యూ ఎస్ఎస్ఇ మెహర్ ప్రసాద్, డ్వామా పిడి కళ్యాణచక్రవర్తి , ఎన్ఐసి పాషా తదితరులు పాల్గొన్నారు

బస్సుషెల్టర్, సులబ్ కాంప్లెక్స్ నిర్మించాలని కోరుతూ

## ఎస్ఎమ్ఎస్ ఆధ్వర్యంలో సంతలకాల సేకరణ



పిఠాపురం : పిఠాపురం పట్టణం స్థానిక ఉప్పాడ బస్టాండ్ సెంటర్‌లో బస్సుషెల్టర్, సులబ్ కాంప్లెక్స్ నిర్మించాలని కోరుతూ సోషల్ మీడియా ఫర్ సొసైటీ (ఎస్ఎమ్ఎస్) ఆధ్వర్యంలో ఉప్పాడ బస్టాండ్ సెంటర్‌లో సంతకాల సేకరణ కార్య క్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎస్ఎమ్ఎస్ జిల్లా కార్యదర్శి ఐ.వి.ఆర్.మణికంఠ, ఎస్ఎమ్ఎస్ పట్టణ అధక్ష్య, కార్యదర్సులు అల్లవరపు నగేష్, ఎ.స్వి.రమాకాంత్ లు మాట్లాడుతూ పిఠాపురం స్థానిక ఉప్పాడ బస్టాండ్ సెంటర్‌లో ప్రయాణికులు కాకినాడ, అన్నవరం, సామర్లకోట, ఉప్పాడ తదితర ఊళ్లకు తమ గమ్యస్థానాలు చేరుకోవడానికి సెంటర్‌లో నిరీక్షిస్తారు. కనీసం మహిళలు, వృద్దులు, చంటిపిల్లలు నిల్చోడానికి బస్సు షెల్టర్ లేక ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాక ఇదే సెంటర్‌లో గతంలో సులబ్ కాంప్లెక్స్ ఉండేదాని రోడ్, పార్క్అభివృద్ధిలో భాగంగా వాటిని తొలగించడం జరిగింది. దీనివల్లన ప్రయాణి కులు, సెంటర్‌లో వ్యాపారం చేసుకునేవాళ్ళు, ముఖ్యంగా మహిళల బాధలు వర్ణానతీతం. కావున అధికారులు స్పందించి ఉప్పాడ బస్టాండ్ సెంటర్‌లో ప్రయాణికులకు బస్సు షెల్టర్, సులబ్ కాంప్లెక్స్ నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎమ్ఎస్ ప్రతినిధులు పిల్లా రమ్యజ్యోతి, యాండ్ర శ్రీ వీరవెంకట సునీల్ కుమార్, వై లోవరాజు, నల్లమిల్లి జోజిబాబు, చల్లా లక్ష్మి, తోటేటి శిరీషా, కోనేటి రాజు, కొండేపూడి శంకరరావు తదితరులు పాల్గున్నారు. ఎస్ఎమ్ఎస్ నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రయాణికులు, విద్యార్థిని విద్యార్థులు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు.